E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక


తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 158 (కాంప్లిమెంటరీ కాపీ) 20-4 - 2024 పేజీలు : 12

Digital Edition

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

9948686969



## టచ్? చేసి చూడుమసి కావాల్సిందే కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్

మహబూబ్‌నగర్ : కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేయి వేస్తే మాడి మసై పోతారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల కేసీఆర్ మాట్లాడుతూ, తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చేసిన కామెంట్‌పై స్పందించారు. ఇక్కడ కాపలా ఉన్నది తానేనని. తమ ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మాడి మసైపోతారని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి నామినేషన్ ర్యాలీ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రం వచ్చాక పాలమూరుకు కేసీఆర్ చేసింది ఏమిటని ప్రశ్నించారు. వివరాలు 2లో




## తెలంగాణకు ఐదు రోజుల పాటు తేలికపాటి వర్ష సూచన

హైదరాబాద్ : తెలంగాణలో తీవ్ర ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించే వార్తను హైదారాబాద్ వాతావరణ శాఖ తెలియజేసింది. వచ్చే ఐదు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రానున్న 24 గంటల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది. అలాగే మరికొన్ని జిల్లాల్లో వడగాడ్పులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు వచ్చే ఐదు రోజులపాటు ఉండే వాతావరణ పరిస్థితులపై శుక్రవారం బులెటిన్ విడుదల చేసింది. వివరాలు 2లో



## మోదీ, ఫాంహౌస్ కేడీ తెలంగాణను దోపిడీ చేశారు.. సీఎం రేవంత్ విసుర్లు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఫామ్ హౌస్ కేడీ తెలంగాణను దోపిడీ చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ =వఝుత్‌ష్ట్ర =వ౧౧ఎ%) సంచలన ఆరోపణలు చేశారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. వివరాలు 2లో

## రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన బృందాకరత్



న్యూఢిల్లీ : కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటనను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ కోరారు. ఈ అంశంలో కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకోవాలని సూచించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అనైతికం, దిగ్భ్రాంతికరం, సిగ్గుచేటని అన్నారు. శుక్రవారం కొచ్చిలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.



## మోదీ ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోంది

మహబూబాబాద్: మోదీ ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని మంత్రి సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు.

రేవంత్ వేదికపైకి వచ్చే క్రమంలో పెద్ద పెట్టున నినాదాలతో సభ మార్మోగింది. సీతక్క ప్రసంగానికి రాగానే ఈలలు, కేకలతో సభ హోరెత్తింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... సీఎం రేవంత్ గ్యారంటీలకే గ్యారంటీ అని తెలిపారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్నాయని చెప్పారు.



## 22 నుంచి కేసీఆర్ బస్సు యాత్ర: షెడ్యూల్ ఖరారు

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 22 నుంచి మే 10 వరకు ఈ బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారైంది. ఈ బస్సు యాత్రతో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లే యోచనలో ఉన్నారు. అలాగే కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ఎత్తిచూపనున్నారు. ప్రస్తుతం ఈ యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. వివరాలు 2లో




వెబ్ డెస్క్ : ప్రపంచ క్రికెట్ ను మన ఇండియా (బీసీసీఐ) శాసిస్తున్న విషయం తెలిసిందే. క్రికెట్ పుట్టింది ఇంగ్లాండ్ లో అయినా ఈ ఆటకు ఎక్కువ అభిమానులు ఉన్నది మాత్రం ఇండియాలోనే. ఐపీఎల్ వచ్చిన తర్వాత ఇండియన్ క్రికెట్ అభిమానులను ఇంకాస్త పెంచింది. ఎందుకంటే ప్రపంచ వ్యాప్తంగా ఈ లీగ్ ను ఇష్టపడతారు. ఐపీఎల్ ను చూడదానికి క్రికెట్ ప్రేమికులు దేశ, విదేశాల నుండి వస్తుంటారు. వివరాలు 2లో

## నేను తిన్నది మూడు మామిడి పండ్లే: కేజ్రీవాల్



ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ వ్యవహారంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్ డైట్ ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. 48 సార్లు భోజనంలో కేవలం మూడు మామిడి పండ్లు తీసుకున్నానని తెలిపారు. ఒక్కసారి మాత్రమే ఆలూపూరీ తిన్నానని అది కూడా నవరాత్రి ప్రసాదమని రౌజ్ అవెన్యూ కోర్టుకు వెల్లడించారు. 2లో

ప్రజా గొంతుక
శనివారం 20 ఏప్రిల్ 2024

## మోదీ, ఫాంహౌస్ కేడీ

## తెలంగాణను దోపిడీ చేశారు.. సీఎం రేవంత్ విసుర్లు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఫామ్ హౌస్ కేడీ తెలంగాణను దోపిడీ చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ =వఝుత్‌ష్ట్ర =వ౧౧ఎ%) సంచలన ఆరోపణలు చేశారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు.

మహబూబాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఫామ్ హౌస్ కేడీ తెలంగాణను దోపిడీ చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ =వఝుత్‌ష్ట్ర =వ౧౧ఎ%) సంచలన ఆరోపణలు చేశారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు.

### కేసీఆర్ కాలం చెల్లింది.. కారు

### షెడ్డుకు పోయింది.. సీఎం రేవంత్ వ్యంగ్యాస్త్రాలు

మానుకోట కాంగ్రెస్ కంచుకోట అన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెచ్చిన చట్టాలకు కేసీఆర్ మద్దతు తెలిపారని అన్నారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని మోదీ ప్రభుత్వం పక్కకు పెట్టిందని మండిపడ్డారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సోనియా గాంధీ మంజూరు చేస్తే... మోదీ లాథూర్‌కు తరలించుకుపోయారని విరుచుకుపడ్డారు. ములుగు గిరిజన యూనివర్సిటీని సోనియా గాంధీనే మంజూరు చేశారని గుర్తుచేశారు.

ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. ఉత్తర భారతదేశంలోని కుంభమేళాకు మోదీ వేల కోట్లు ఖర్చు చేశారని.. మేడారం జాతరకు కేవలం రూ.3 కోట్లు ఇచ్చారని దుయ్యబట్టారు.

మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ బిడ్డ కవిత బెయిల్ కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ మోదీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. కేంద్ర మంత్రి పథవుల్లోనూ తెలంగాణకు అన్యాయం చేశారని విరుచుకుపడ్డారు. ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## టచ్? చేసి చూడు

## మసి కావాల్సిందే కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్

మహబూబ్‌నగర్ : కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేయి వేస్తే మాడి మసై పోతారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల కేసీఆర్ మాట్లాడుతూ, తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చేసిన కామెంట్‌పై స్పందించారు. ఇక్కడ కాపలా ఉన్నది తానేనని. తమ ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మాడి మసైపోతారని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి నామినేషన్ ర్యాలీ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రం వచ్చాక పాలమూరుకు కేసీఆర్ చేసింది ఏమిటని ప్రశ్నించారు.

పాలమూరుకు కాంగ్రెస్ ప్రభుత్వం వర్సిటీ ఇస్తే.. కేసీఆర్ నిర్మించారా? అని నిలదీశారు. ఏం చేశారని పాలమూరు ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటేయాలన్నారు. పార్లమెంట్‌లో నిద్రపోవడానికి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలా అన్నారు. కారు రిపేర్‌కు వెళ్లిందని కేటీఆర్ అన్నారని.. 2009లో కేసీఆర్‌ను కరీంనగర్ ప్రజలు తరిమికొట్టారన్నారు. కారు షెడ్డు నుంచి బయటకు రాదని, అది పూర్తిగా పాడైపోయిందన్నాని వ్యాఖ్యానించారు

## నేను తిన్నది మూడు మామిడి పండ్లే: కేజ్రీవాల్

ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ వ్యవహారంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్ డైట్ ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. 48 సార్లు భోజనంలో కేవలం మూడు మామిడి పండ్లు తీసుకున్నానని తెలిపారు. ఒక్కసారి మాత్రమే ఆలూపూరీ తిన్నానని అది కూడా నవరాత్రి ప్రసాదమని రౌజ్ అవెన్యూ కోర్టుకు వెల్లడించారు. తిహాడ్ జైల్లో తనకు ఇన్సులిన్ అందించాలని కోరుతూ వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా తన వాదనను వినిపించారు. చక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు ఉన్న నేపథ్యంలో తన రెగ్యులర్ డాక్టర్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించేందుకు అనుమతించాలని కోరుతూ ఆయన ఇటీవల ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆయన అభ్యర్థనను వ్యతిరేకించిన ఈడీ.. "ఇంటి భోజనానికి కేజ్రీవాల్‌కు అనుమతి ఉంది. టైప్-2 డయాబెటీస్‌తో బాధ పడుతున్నప్పటికీ చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అరటిపండు, మామిడి పండ్లు, స్వీట్లు, ఆలూ పూరీ వంటివి తింటున్నారు. ఆరోగ్య కారణాల కింద బెయిల్ పొందడం కోసం ఆయన ఉద్దేశపూర్వకంగానే ఇలా చేస్తున్నారు" అని దర్యాప్తు సంస్థ కోర్టుకు తెలిపింది ఈడీ ఆరోపణలను సీఎం తరఫు న్యాయవాది ఖండిస్తూ.. ఆయనకు ఇంటి భోజన సదుపాయం నిలిపివేసేందుకే ఇలా కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని వాదించారు. జైల్లో కేజ్రీవాల్ తీసుకుంటున్న భోజనంతో పాటు ఆయన డైట్ ఛార్ట్‌పై నివేదిక ఇవ్వాలని తిహాడ్ జైలు అధికారులను ఆదేశించిన ధర్మాసనం ఇవాళ మరోసారి వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసింది

## మోదీ ప్రభుత్వంలో

## భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోంది

మహబూబాబాద్: మోదీ ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని మంత్రి సీతక్క (%ూవవ్‌ష్ఠుఎఝు%) అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. రేవంత్ వేదికపైకి వచ్చే క్రమంలో పెద్ద పెట్టున నినాదాలతో సభ మార్మోగింది. సీతక్క ప్రసంగానికి రాగానే ఈలలు, కేకలతో సభ హోరెత్తింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... సీఎం రేవంత్ గ్యారంటీలకే గ్యారంటీ అని తెలిపారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్నాయని చెప్పారు.

గాడ్సే-గాంధీ సిద్ధాంతాల మధ్య జరుగుతున్న ఎన్నికల్లో నేటి గాంధీ రాహుల్ గాంధీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. దేవుడికి భక్తుడికి అనుసంధానంగా ఉండే అగర్ బత్తిపైనా మోదీ పన్నులు వేశారని మండిపడ్డారు.గాంధీ కుటుంబానికి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.బలరాంనాయక్ గెలిస్తే కేంద్రమంత్రి కావడం ఖాయమని మంత్రి సీతక్క జోస్యం చెప్పారు.

100 రోజుల్లోనే తెలంగాణ పాలనను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (%వీఱఅఱర్‌వతీ ఒష్ట్రబఎఝుశ్రీఝు చీఝుస్త్రవంఝుతీఝు =ఖశీ%) తెలిపారు. సీఎం పదవి కోసం బీఆర్ఎస్, బీజేపీ గోతికాడ నక్కలా కాచుకొని ఉన్నాయని.. ఆ గోతిలో వారే పడిపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

వరంగల్ మిరపకాయ అంటే ఎంటో రేవంత్ రెడ్డికి తెలుసునని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (%వీఱఅఱర్‌వతీ ూశీఅస్త్రబశ్రీవ్‌ఱ ూతీఱఅఱఝుయఝు =వ౧౧ఎ%) అన్నారు. సమయం వచ్చినప్పుడు అది ఎక్కడ పెట్టాలో రేవంత్ రెడ్డికి తెలుసునని కేసీఆర్‌ని హెచ్చరించారు. కేసీఆర్ జాగ్రత్తా... రేవంత్‌ను లిల్లిపుట్‌తో పోలుస్తావా అని వార్నిగ్ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు దమ్ముంటే గతంలో మీరు గెలిచిన నాలుగు సీట్లు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.

## ఐపీఎల్ బెట్టింగ్స్ జోరు..!

వెబ్ డెస్క్ : ప్రపంచ క్రికెట్ ను మన ఇండియా (బీసీసీఐ) శాసిస్తున్న విషయం తెలిసిందే. క్రికెట్ పుట్టింది ఇంగ్లాండ్ లో అయినా ఈ ఆటకు ఎక్కువ అభిమానులు ఉన్నది మాత్రం ఇండియాలోనే. ఐపీఎల్ వచ్చిన తర్వాత ఇండియన్ క్రికెట్ అభిమానులను ఇంకాస్తా పెంచింది. ఎందుకంటే ప్రపంచ వ్యాప్తంగా ఈ లీగ్ ను ఇష్టపడతారు. ఐపీఎల్ ను చూడడానికి క్రికెట్ ప్రేమికులు దేశ, విదేశాల నుండి వస్తుంటారు. ఈ లీగ్ వల్ల బీసీసీఐకి ఎంత లాభం వస్తుందో తెలియదు కానీ, క్రికెట్ ను అభిమానించే అభిమానులను కొంత మందిని ధనికులను చేస్తూ, మరికొంత మందిని బికారులను చేస్తుంది. దీనకి కారణం బెట్టింగ్. దీనికోసం యువత వారి భవిష్యత్ ను తాకట్టు పెడుతున్నారు. ఈ లీగ్ జరిగే రెండు నెలల పాటు బెట్టింగ్ మత్తులోనే ఉంటున్నారు. ఇది వీరికి ఒక డ్రగ్ లాగ మారింది. ఈ మత్తులోంచి వారు బయటకు రాకుండా ఒక బానిస లాగ మారి, ప్రాణాలు కోల్పోయి, తల్లిదండ్రులకు కన్నీళ్లు మిగిల్చుతున్నారు.

ఈ లీగ్ ను బీసీసీఐ మన గ్రౌండ్ లెవల్ క్రికెట్ స్థాయిని మెరుగుపరుచుకోవడానికి ప్రారంభించింది. కానీ, కొన్ని ఫేక్, లీగల్ బెట్టింగ్ యాప్ లు, బెట్టింగ్ ముఠాలు ఈ క్రికెట్ లీగ్ ను పట్టి పీడిస్తున్నాయి. ఈ బెట్టింగ్ రాయుళ్ళు క్రికెట్ అభిమానులను బేస్ చేసుకుని మొదట్లో (డబ్బు) ఆశ చూపి, తర్వాత వారిని దీనికి బానిసల్లాగ మార్చుతున్నారు. దీన్ని నడిపే వారు మాత్రం ధనికులై, పెద్ద పెద్ద ఇండ్లు కట్టుకుని, కొంతమంది బెట్టింగ్ చేసే క్రికెట్ అభిమానులను రోడ్డున పడేస్తున్నాయి. పోలీసులు వీరిపై ఎన్ని చర్యలు తీసుకున్నా, బెట్టింగ్ రాయుళ్ళు ఏదో రకంగా వారి పనిని వారు సవ్యంగా చేసుకుంటూ పోతున్నారు. వీరి ద్వారా ఈ మధ్య కాలంలో అనేక మంది యువత ఈ బెట్టింగ్ ల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. దీనిని గమనించిన గత ప్రభుత్వం కొన్ని బెట్టింగ్ యాప్ లను మన తెలంగాణలో బ్యాన్ చేయడం జరిగింది. దీని ద్వారా కొంత వరకు బెట్టింగ్ యాప్ ల మోసాలు తగ్గాయని అనుకోవచ్చు.

అసలు బెట్టింగ్ ఎలా వేస్తారు

ఈ టీ 20 క్రికెట్ లీగ్ లో ఒక్క ఇన్నింగ్స్ కు 20 ఓవర్లు ఉంటాయి. అంటే 120 బాల్స్ అని అర్థం. బెట్టింగ్ రాయుళ్ళు దీన్ని బేస్ చేసుకుని, బెట్టింగ్ లు వేస్తారు. ఈ ఓవర్ల కంటే ముందు టాస్ అనేది ఒకటి ఉంటుంది. దానితో ఈ బెట్టింగ్ ప్రాసెస్ ప్రారంభమవుతుంది. తర్వాత ఫస్ట్ ఆరు ఓవర్లు పవర్ ప్లే ఉంటుంది. దీనిపై బెట్టింగ్ వేస్తారు. మా టీం ఈ ఆరు ఓవర్లలో ఇంత కొడుతుంది, మీ టీం ఎంత కొడుతుందని బెట్టింగ్ వేస్తారు. దీని తర్వాత 6-9 ఓవర్లలో టైం అవుట్ ఉంటుంది. ఆ టైం అవుట్ పై కూడా బెట్టింగ్ వేస్తారు. ఆరు ఓవర్లలో టైం అవుట్ అవుతుందా లేకా, 7,8,9 ఓవర్లలో టైం అవుట్ అవుతుందా అని బెట్టింగ్ చేస్తుంటారు. ఇంతే కాకుండా బౌలర్ పై, బ్యాటర్ లపై, వికెట్ లపై, క్యాచ్ లపై, కీపింగ్ లపై, ఇలా రెండు ఇన్నింగ్స్ లు అయిపోయే వరకు బెట్టింగ్ చేస్తూ ఉంటారు. ఈ బెట్టింగ్ కలిసొచ్చిన వారు ధనికులవుతూ, కొందరేమో బికారులవుతున్నారు. దీన్ని నడిపేవారేమో కమీషన్ రూపంలో లాభపడుతున్నారు. ఇక్కడ మోసపోయేది మాత్రం క్రికెట్ బెట్టింగ్ లకు బానిసలైన కొందరు అభిమానులు.

క్రికెట్ ఆడండి, చూడండి, కానీ బెట్టింగ్ లు వేసి ప్రాణాలు కోల్పోవొద్దు, లేదా బికారులు కావొద్దు.

## రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన బృందాకరత్

న్యూఢిల్లీ : కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటనను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ కోరారు. ఈ అంశంలో కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకోవాలని సూచించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అనైతికం, దిగ్భ్రాంతికరం, సిగ్గుచేటని అన్నారు. శుక్రవారం కొచ్చిలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న విజయన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించడం కాంగ్రెస్ నేతకు తగదని అన్నారు. ముఖ్యంగా ప్రతిపక్షనేతలు లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇడి, ఆదాయపన్ను శాఖ (ఐటి), సిబిఐ దాడులు చేస్తున్న సమయంలో రాహుల్ వ్యాఖ్యలు ఆక్షేపణీయమని ఆమె అన్నారు. దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఇద్దరు ముఖ్యమంత్రులను (కేజ్రీవాల్, హేమంత్ సోరెన్) ఇడి అరెస్ట్ చేయడాన్ని గతంలో సిపిఎం ఖండించిందని బృందాకరత్ పేర్కొన్నారు. అలాగే పార్లమెంట్ నుండి రాహుల్ గాంధీని బహిష్కరించడం, కాంగ్రెస్ ఖాతాలను ఫ్రీజ్ చేయడం, గాంధీ కుటుంబం మొత్తాన్ని అవినీతిపరులను చేసే యత్నాలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. గాంధీ కుటుంబసభ్యులను అరెస్ట్ చేయాలని సీపీఐ(ఎం) ఎప్పుడూ డిమాండ్ చేయలేదని స్పష్టం చేశారు. సిపిఎం సూత్రప్రాయమైన నిబంధనలకు కట్టుబడి, స్థిరమైన వైఖరిని అవలంబించిందని ఆమె అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ల అరెస్టును ఇండియా కూటమి సంయుక్తంగా ఖండించిందన్నారు. ఇండియా కూటమి నేత అయిన రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆందోళనకరమని అన్నారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించాలని ఆమె కోరారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం అన్ని అధికారాలను వినియోగిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల నుండి దేశాన్ని కాపాడేందుకు సిపిఎం ఇండియా కూటమిలో చేరాలని నిర్ణయించుకుందని అన్నారు. విచారణ జరుగుతున్న సమయంలో విజయన్ కుమార్తె వీణ అంశంపై రాహుల్ వ్యాఖ్యానించడం సరికాదని బృందాకరత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కోసం పార్లమెంటులో తమ గళాన్ని వినిపించడంలో యుడిఎఫ్ ఎంపిలు విఫలమయ్యారని మండిపడ్డారు.

# కేసీఆర్ కు జగ్గారెడ్డి కౌంటర్



కాంగ్రెస్‌కు చెందిన 23 మంది ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఎదురుదాడికి దిగారు. కేసీఆర్‌తో మన ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారా? వాళ్ల ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారా? అనేది ఎన్నికల తర్వాత తేలనుందని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కేసీఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెబుతాం. ప్రభుత్వం కూలిపోతుందని కేసీఆర్ ఏ ఆలోచనతో చెప్పారో ఆయనకే తెలియాలని, కేసీఆర్ ఏం చేసినా తిప్పికొట్టడం మాకు తెలుసునని జగ్గారెడ్డి అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో నాయకులకు ఏమీ లేదు%ౌ% బీఆర్ఎస్‌లో ముగ్గురు, బీజేపీలో ఇద్దరు నేతలు మాత్రమే ఉన్నారు. బీజేపీ గ్రాఫ్ పడిపోవడంతో అమిత్ షా, మోడీలకు నిద్ర పట్టడం లేదు. విజయం మావైపే ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వంపై ఏఐసీసీకి పూర్తి నమ్మకం ఉందని జగ్గారెడ్డి అన్నారు. బీజేపీ వాళ్ళు దేశభక్తులు అంటూ డబ్బా కొట్టుకుంటున్నారు. అసలైన దేశభక్తులు రాహుల్ గాంధీ కుటుంబమే. రాహుల్ గాంధీకి డబ్బా కొట్టుకోవాల్సిన అవసరం లేదు అని జగ్గారెడ్డి అన్నారు.

## కడప కోర్టు ఉత్తర్వులపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్తా : సునీత




ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో వైఎస్ వివేకా హత్యా నిందితుల పేర్లను ఎక్కడా కూడా ప్రస్తావించవద్దని గురువారం కడప కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కడప కోర్టు ఉత్తర్వులపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లానని వైఎస్ వివేకా కూతురు సునీత వెల్లడించారు. కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిల తరుపున ప్రచారం చేస్తున్న సునీత కేసుపై స్పందించింది. న్యాయం కోసం ప్రజాతీర్పు కోరుతుంటే వైసీపీ అడ్డుపడుతుందని, పులివెందులలో ప్రచారం చేయకుండా కేసులు వేస్తున్నారని ఆరోపించారు.

ఈ కేసులో వైసీపీ ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డిని హంతకుడిగానూ, సీఎం జగన్ ఆయన్ను కాపాడుతున్నట్లుగానూ చేస్తున్న ప్రచారాలను ఆపాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా సునీత, షర్మిల, చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్, పురందేశ్వరి, పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవిలు వివేకా హత్య కేసు అంశం మాట్లాడవద్దని వైసీపీ వైఎస్సార్ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు కడప కోర్టులో పిటిషన్ వేశారు. ప్రచారంలో భాగంగా తాను ఇంటింటికి రాలేకపోతున్నానని, ఎన్నికల్లో షర్మిలను గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ అమర్? నాథ్?కు వేళాయె..


# ఏడాదికి మూడు రోజులే లింగమయ్య దర్శనం









- ఈ నెల 22 నుంచి సలేశ్వరం జాతర
- వసతుల కల్పనలో ప్రతిసారీ అధికారుల విఫలం
- గతేడాది ఇద్దరి భక్తుల మృతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నల్లమలలోని దట్టని అడవుల్లో 200 అడుగుల లోతులో గల లోయలో కొండకోనల మధ్య కొలువుదీరాడు ఆ లింగమయ్య.శివుడి జటాజూటం నుంచి జాలువారినట్టుగా ఇక్కడ కొండలపై నుంచి జలపాతం నిత్యం ప్రవహిస్తుంటుంది. కొండలను చీల్చినట్టుగా ఉండే సన్నటి దారి, పక్షుల కిలకిల రావాలు, భారీ వృక్షాలు.. ఇలా ప్రకృతి, ఆధ్యాత్మికం, సాహసం కలగలిసిన ఈ సుందర ప్రాంతాన్ని మాటల్లో వర్ణించలేం. ఇదంతా కన్నుల నిండుగా చూడాలంటే సలేశ్వరం తరలి వెళ్లాల్సిందే.

**చెంచులే పూజారులు..**

తెలంగాణ అమర్?నాథ్?గా పిలిచే ఈ జాతర ప్రతి ఏడాది చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా 3 రోజులే ఉంటుంది. మిగతా రోజుల్లో ఇక్కడా ఎటువంటి జన సంచారం ఉండదు. ఈసారి ఏప్రిల్ 22 నుంచి సలేశ్వర లింగమయ్య జాతర మొదలు కానుంది. 24న పౌర్ణమి కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో తరలిరానున్నారు. 24వ తేదీన జాతర పరిసమాప్తం అవుతుంది. ఈ ఆలయంలో నల్లమల చెంచులే పూజారులుగా వ్యవహరిస్తారు. పగటి పూట సైతం లోయలో చిమ్మచీకటి ఉంటుంది. దీంతో జాతర సమయంలో జనరేటర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సదుపాయాన్ని కల్పిస్తారు.

**సహజ సిద్ధంగా వెలసిన గుండం**

శైలం అంటే కొండ, ఆ కొండల్లో ఈశ్వరుడు వెలిసినందున సలేశ్వరం అని పేరు. లోయలో జలపాతం జాలువారే చోటును సలేశ్వర తీర్థంగా పిలుస్తారు. సహజ సిద్ధంగా వెలసిన ఈ గుండంలో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయని భక్తుల నమ్మకం. శివుని మహిమతో నిరంతరం పారే ఈ జలంలో స్నానమాచరిస్తే సర్వ పాపాలు తొలుగుతాయని విశ్వాసం. ఈ ఆలయం క్రీ.శ 6,7 శతాబ్దాల కాలనికి చెందినది చరిత్రకారులు పేర్కొంటారు. అయితే, ఇప్పటివరకు ఈ ఆలయానికి సంబంధించి ఎటువంటి శాసనాలు లభ్యం కాకపోవడంతో ఎవరు ప్రతిష్ఠించారో వెలుగులోకి రాలేదు.

**ప్రతిసారీ అధికారుల విఫలం..**

ఏడాదికోసారి జరిగే ఈ జాతరకు వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రూ.లక్షల్లో నిధుల ఖర్చు చూపిస్తున్నారు తప్పితే కనీస వసతులు కల్పించలేదనే ఆరోపణలు ఉన్నాయి. గతేడాది కిలో మీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు అష్టకష్టాలు పడ్డారు. ఆలయం వద్ద తోపులాట, తొక్కిసలాట జరిగింది. గతేడాది నాగర్?కర్నూల్ కు చెందిన చంద్రయ్య లోయ దారిలో జారి పడి, ముంబైకి చెందిన విజయ తొక్కిసలాటలో గుండె పోటుకు గురై మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఈసారి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్, డీఎఫ్?ఓలు అధికారులతో రివ్యూ మీటింగ్? చేపట్టారు. ట్రాఫిక్ జామ్? కాకుండా అటవీ ప్రాంతంలో ప్రతి 100 మీటర్లకు ఒక చోట బైపాస్? రోడ్డును ఏర్పాటు చేయాలని సూచించారు.

**ఎలా వెళ్లాలంటే..**

జాతర సమయంలో ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లాలోని అన్ని ఆర్టీసీ డిపోల నుంచి రాంపూర్?పెంట వరకు ప్రత్యేక బస్సులు నడుస్తాయి. అక్కడి నుంచి దాదాపు 5 కి.మీ మేర కాలినడకన సలేశ్వరం చేరుకోవాలి. హైదరాబాద్?నుంచి వచ్చే భక్తులు శ్రీశైలం ప్రధాన రహదారిలో ఫర్హాబాద్ లేదా అచ్చంపేటలో దిగి ప్రత్యేక బస్సుల ద్వారా రాంపూర్?కు చేరుకోవచ్చు. ప్రైవేట్ వాహనాల్లో వచ్చేవారికి టోల్ టాక్స్ లు వర్తిస్తాయి.

# మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ చల్లా వంశీ చందర్ రెడ్డి





నామినేషన్కు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహబూబ్ నగర్ లో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు.

ఇసుకేస్తే రాలనంతగా తరలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు.

పాలమూరులో రెపరెపలాడిన మూడు రంగుల కాంగ్రెస్ జెండాలు.

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా

మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ చల్లా వంశీ చందర్ రెడ్డి గ నామినేషన్ కార్యక్రమానికి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిశుక్రవారం నామినేషన్ కార్యక్రమానికి ఉప్పెనల తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికి, ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాలమూరు బిడ్డలు,నామినేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి కి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి నీరాజనాలు పలికిన ప్రజానీకం, సందర్భంగా జడ్పిటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత గ్యారెంటీగా అమలుపరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ, జరగబోయే పార్లమెంటు ఎలక్షన్లో తెలంగాణ రాష్ట్రంలో 14 పార్లమెంటు స్థానాలు చేసుకుంటుందని, షాద్ నగర్ పార్లమెంట్ నుంచి చెల్లా వంశీచందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని, సందర్భంగా జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డికి పెరుగుతున్న ప్రజా ఆదరణ

విస్తృతంగా కొండకు అండగా కార్యకర్తల ప్రచారం

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి చిన్నమ్మ డాక్టర్ కల్పనా రెడ్డి

బూత్ నంబర్ 155 అనంతసాగర్ లో ఇంటింటి ప్రచారం

మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్ రామిరెడ్డి

బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామంలో మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్ రామిరెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ ఇంటింటికి బీజేపీ ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలపరచాలనే ఉద్దేశంతో యువత గ్రామంలో ముందుండి మేము పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తామని చెప్పడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గత పది సంవత్సరాల నుండి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సామాజిక సేవా దృక్పథంతో విద్య వైద్య పరంగా,నిరుపేద అనాథలకు దివ్యాంగులకు చేయూత అందిస్తున్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలో లేకున్నా ఇక్కడి ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ఉపాధి హామీ కూలీలకు 300/-300 రూపాయలు పెంచడం,ఉజ్వల గ్యాస్ యోజన కింద ఉచిత సిలిండర్లు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ యోజన కింద సంవత్సరానికి 6000/- రూపాయలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు సిహెచ్ హనుమంతు,పాశం నరసింహారెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయిని భీమయ్య, మండల కోశాధికారి కాటనిపల్లి మహిపాల్,మండల ఉపాధ్యక్షులు జుట్టు వెంకటరెడ్డి,కామన్ పల్లి శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు పోశయ్య,ముసలి తిరుపతయ్య, చిల్ల కృష్ణయ్య,ఇప్పపల్లి శ్రీనివాసులు,చిల్ల పెద్ద అంజియ్య, కొత్త హరి,సున్నల దస్తయ్య, ఇప్పపల్లి గోపాల్,ముసలి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు కోతులు సైర విహారంచిన్న పిల్లలపై దాడి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామంలో కుక్కల దాడుల వల్ల,కోతులదాడుల వల్ల గ్రామంలోని పెద్దలుచిన్నలు వాటివల్ల గాయాలపాల య్యారు,ఇప్పటివరకు దాదాపుగా 30మంది వరకు ప్రమాదాల బారినపడ్డారు. చిన్నపిల్లలు పన్నాలజంగారెడ్డి మనవడు, జిన్నమోనీ.స్వామి, తోరుపునూరిబాలయ్య,గట్టురామచంద్రం చిమకండ్ల దీక్షిత్, ఇంకా అనేక మంది ప్రతి రోజు గ్రామంలో బిక్కు బిక్కు మంటు గ్రామ ప్రజలు బ్రతకవలసి వస్తుందని బాధితులు అవేదన వ్యక్తం చేశారు.కుక్కల,కోతుల బారినుండి రక్షించే వారు ఎవరు లెరాఅని ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం అది కారులు ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారని వారు అన్నారు.కుక్కలను పెంచుకునే వారు వారి కుక్కలను ఇళ్లలో కట్టేసుకోవాలి కానీ వాటిని బయటికి వదలడం వల్ల ప్రజల మీద పడి దాడి చేస్తున్నాయని వాపోయారు.అధికారులు కుక్కలను పెంచుకునే వారిపట్ల వారికి అవగాహన కల్పించి కుక్కలను ఎలా సంరక్షించుకోవాలో వారికి అవగాహనకల్పించాలన్నారు.అంతేకాని కుక్కలను బజారు లోకి వదిలి ఇతరులను గాయలపాలు చేయటం సరియైన పని కాదని హెచ్చరించారు.గ్రామములో ఉన్న కోతులు మరియు కుక్కల దాడుల వల్ల ప్రజలను రక్షించే బాధ్యత అధికారులపై ఉన్నదని అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలనికోరారు.చిన్నపిల్లలను వదలి జీవనోపాధి పనికి వెళ్ళాలన్న చాలా భయంగా వుందనీ చాలా భాదతో అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటి దాడుల పట్ల ప్రజలను ప్రమత్తం చేయాలని గ్రామ ప్రజలు కోరారు.గ్రామంలో కుక్కలు గుపులు గుంపులుగాతిరుగుతు దారివెంట వెళ్లేవారిపై దాడులు చేస్తున్నాయి.గ్రామంలో కుక్కలు విపరీతంగా అయ్యాయని ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా సైర విహారం చేస్తు దాడులకు పాల్పడు తున్నాయి.వీటిపైన గ్రామ పంచాయతీ అధికారులు గానీ



సంబంధిత అధికారులు గానీ చర్యలు తీసుకోనీ గ్రామ ప్రజలను కాపాడాలని కోరారు.

# యువత సొంత వ్యాపారాలు చేసుకుంటూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలి.

## -బీఆర్ఎస్ నాయకులు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి.

## -సాయిచరణ్ సెలూన్ అండ్ మెన్స్ పార్లర్ ప్రారంభం.

తొర్రూరు ఏప్రిల్ 19 (ప్రజా గొంతుక )

ఉద్యోగాల కోసం చూడకుండా ఎవరిపై ఆధారపడకుండా యువత స్వశక్తితో ఎదగాలని భారత రాష్ట్ర సమితి నాయకులు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో సాయి చరణ్ సెలూన్ అండ్ మెన్స్ పార్లర్ హెయిర్ కటింగ్ సెలూన్ ను రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో నూతన వ్యాపారాలతో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబ సభ్యులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,రావుల అనిల్ రెడ్డి,ఎం.డి. జలీల్,మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వేల్పుల అంజలి ఐలయ్య,మాజీ ఉపసర్పంచ్ నలుగురి రామలింగం,గడీల పుల్లయ్య, కండక్టర్ వీరాస్వామి,లొకుంట్ల రాములు,తూర్పాటి రవి, మందుల యకయ్య,గట్టిగొర్ల సుధాకర్,మడిపల్లి గ్రామ నాయకులు,తొర్రూరు పట్టణ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయి చరణ్ సెలూన్ అండ్ మెన్స్ పార్లర్ యజమాని పోలేపల్లి స్వాతి రమేష్ లు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డిని శాలువాతో సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.



# విద్యార్థుల మృతిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ కి వినతిపత్రం



- పల్లగొర్ల మోదీరాందేవ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి ప్రభుత్వ ఎస్సీ గురుకులా హాస్టల్లో మృతిచెందిన ఘటనలపై విచారణ జరిపించాలని %బాజ% ముఖ్య కార్యదర్శి ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ ను సెక్రటేరియట్లో కలిసి వినతిపత్రం ఇచ్చిన %బాజ,నా,దీజ% హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ భువనగిరి ఎస్సీ హాస్టల్లో కలుషిత ఆహారం తిని మృతి చెందిన ప్రశాంత్ అలాగే రెండు నెలల క్రితం ఎస్సీ హాస్టల్లో చనిపోయిన భవ్య, వైష్ణవి, 1 ఇయర్ క్రితం చనిపోయిన మనోహర్ ఇలా యాదాద్రి జిల్లాలో మూడు సంవత్సరాల వ్యవధిలో 9 మంది విద్యార్థుల మరణాలపై విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు జిల్లా %ంఎ% సంక్షేమ శాఖ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు విద్యార్థుల ప్రాణాలంటే ఈ అధికారులకు దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా ఉంది జరిగిన ఘటనలకు బాధ్యులైన అందరిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తీసేయాలని విద్యార్థుల మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు మృతి చెందిన విద్యార్థి కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా, కుటుంబానికి ఒక ఉద్యోగం, డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాలని జిల్లా మరియూ రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో %ంరాూ% అధ్యక్షులు కూరెళ్ళ మహేష్, %వీ౯రూ% నాయకులు చిట్టిపాక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాములు,ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ పాయం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గాంధీనగర్ గ్రామంలో కారం సీతారాములు గారు, అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# నేతకాని హక్కుల పోరాట సమితి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గా దుగుట వెంకటేష్




ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా.నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఈ సమావేశంలో నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుల నియామకం కోసం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల లో నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు గా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నివాసి దుగుట. వెంకటేష్ ని నేతకాని హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక,అధ్యక్షుడు ఆర్ కే నేతకాని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం ను అందించారు.ఈ సందర్భంగా నేతకాని హక్కుల పోరాట సమితి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దుగుట. వెంకటేష్ మాట్లాడుతూ నాకు ఈ పదవి భాధ్యత లు అప్పగించి ఏకగ్రీవంగా ఎన్నుకున్న వ్యవస్థాపక,అధ్యక్షుడు ఆర్ కే నేతకాని కి మరియు సంఘ సభ్యులకు ,బంధు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, అలాగే సంఘం లోని అందరిని ఐక్యపరచుట కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు రాంటెంకి. తిరుపతి, జిల్లా నాయకులు బండారి.వెంకటేష్, మహేష్, దుగుట. లక్ష్మణ్, పోగుల. చరణ్, కొండగొర్ల. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు పుష్పగుచ్చం అందజేత



ప్రజాగొంతుక న్యూస్ / శాయంపేట 19/04/24

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను హనుమకొండ జిల్లా శాయంపేట నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నికైన సందర్భంగా అధ్యక్షులు కాళేశ్వరం నర్సయ్య, కార్యదర్శి రంగు శ్రీధర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు వేముల నాగరాజు, బొల్లారం ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య లను నూతన శాయంపేట ప్రెస్ క్లబ్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షులు బొడిగె శ్రీను, టి యు డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు గన్ను సంతోష్ కుమార్, శాయంపేట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కొమ్ముల సతీష్ కుమార్ బలిజె వేణురావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసీతారాముల రథోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామంలో శ్రీ సీతారాముల మహోత్సవంలో బాగంగా శుక్రవారం రోజున తెల్లవారు జామున మూడు గంటలకు రదాంగహెూమం, దిష్టికుంభం,రథోత్సవం కేరళ వాయిద్యంతో జరుపబడినాయని దేవాలయ కోశాదికారి దోనూరు వెంకట్రామిరెడ్డిఅన్నారు.ఉదయం10 గంటలకు చక్రస్నానం,వసంతొ త్సవములు అనంతరం స్వామివారి మహానివేదన,హారతి,మంత్రపుష్పం, ఆశీర్వచం,శ్రీస్వామివారి తీర్ధ ప్రసాద వినియోగంజరుపబడినాయనిఅన్నారు.ఈయొక్కకార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మంగళహారతులతో స్వాగతంపలికారు.స్వామివారిని దర్శించుకున్నారు.గ్రామంలోనీ ప్రదాన వీదులగుండా స్వామివారి రథోత్సవం ముందుకు సాగింది.రదోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు లడ్డు ప్రసాదం ఇవ్వడం జరిగినది. దేవాలయ కమిటివారు,ఉత్సవ కమిటివారు, బాలభక్త సమాజంవారు, గ్రామ భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు.కేరళ వాయిద్యం భక్తులను ఆకట్టుకుంది.దేవాలయ కమిటి అద్యక్షులు దాచేపల్లి మనోహర్ పర్యవేక్షణలో రదోత్సవం ముందుకుసాగింది.స్వామివారికళ్యాన కార్యక్రమం మరియు రదోత్సవం కార్యక్రమం దిగ్విజయం చేసిన సహకరించిన దేవాలయ కమిటివారికి ఉత్సవకమిటి వారికి బాలభక్తసమాజంకమిటికి,దాతలకు గ్రామ భక్తులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసిన దేవాలయ కమిటి అద్యక్షులు దాచేపల్లి మనోహర్.

## సి ఎస్ సి. హెల్త్ కేర్ సోమాజిగూడ వారిచే ఉచిత హెల్త్ చెకప్



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 18 వలిగొండ ప్రతినిధి

గ్రామాలలో ఉన్నటువంటి పేదవారు. లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి సి ఎస్ సి. హెల్త్ కేర్ సోమాజిగూడ వారి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని గోపరాజుపల్లి లో ఉచిత హెల్త్ చెకప్ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు హెల్త్ చెకప్ చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సబ్ కోఆర్డినేటర్ సుభాష్ చంద్రబోస్ పి సతీష్ ఎస్ లావణ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని లింగారెడ్డిగూడెం యంఎస్ గార్డెన్ లో జరిగిన రాపర్తి సైదులు కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు.

# అక్రమంగా (మద్యం) విక్రయిస్తున్న వారిపై కేస్

కోహెడ ఏప్రిల్.19 (ప్రజా గొంతుక):-

కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామచంద్రాపూర్ గ్రామంలో.. ప్రభుత్వ అనుమతులు లేకుండా, బెల్ట్ షాప్ లు (మద్యం) విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, కోహెడ పోలీసులు శుక్రవారం రైడ్ చేశారు. గ్రామానికి చెందిన భీమగాని రంజిత్ ఇంటిలో 20.140 లీటర్ల బీర్లు విస్కీ బాటిల్స్.., ఇదే గ్రామానికి చెందిన మరొకరు గుణల కనకయ్య వద్ద 28.660 లీటర్ల బీర్లు విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు కథనం మేరకు ఇండ్లలో, హెూటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపిన, అలాగే బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడిన సమాచారం అందించాలని కోరారు. జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన, పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయన్నారు.



# ఈదురుగాలులతో వడగళ్ల "వాన"





## -అకాల వర్షానికి, తడిసి ముద్దైన ధాన్యం..

కోహెడ ఏప్రిల్.19 (ప్రజా గొంతుక):-

ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన రాళ్ళ వర్షం కోహెడ మండలంలో.. శుక్రవారం కురిసింది. దీంతో పలుచోట్ల మామిడికాయలు నేలరాలాయి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం బస్తాలు, ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంట చేతికొచ్చి, అమ్మే సమయంలో అకాల వర్షానికి తడిసి ముద్దవ్వడంతో రైతుకు తీవ్ర నష్టాన్ని, రైతుల కంట నీరు మిగిల్చింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బస్వాపూర్ లో పశువుల పాక కూలి రెండు గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి.

# బిఆర్ఎస్ బిజెపికి బీ టీం...

బుర్రకు ఎలక్షన్ టైం లో బీసీలు కనబడతారు

హైదరాబాద్ ను రెండో రాజధాని , చేస్తా అనడం అత్యంత ప్రమాదకరం

ప్రెస్ మీట్ లో నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ చేర్యాల

నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, ఈ ప్రాంతానికి గత మాజీ ఎంపీగా,సుపరిచితుడైన, అనునిత్యం ఈ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, ఎన్ ఎస్ యు ఐ వివిధ స్థాయిలో పనిచేసి భువనగిరి టికెట్ సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి, మా నాన్నగారైన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. రాబోయే భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, 21 తారీకు నాడు చామల నామినేషన్ కు నియోజవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు తరలి వెళ్ళాలని, నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భువనగిరి పార్లమెంటులో ప్రధాన పోటీ కాంగ్రెస్,బిజెపి మధ్యనే ఉంటుంది. బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బీటింగా వ్యవహరిస్తుంది. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో బిఆర్ఎస్ గెలిచిన ఏకైక సీటు జనగామ, కానీ ఇక్కడ ఎటువంటి కార్యక్రమం చేయకుండా ఇక్కడున్నటువంటి పార్టీ యంత్రాంగాన్ని వరంగల్ పార్లమెంటు పరిధిలో కార్యక్రమాలు నిర్వహించడమే దీనికి నిదర్శనం.ఇక్కడ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ తన ప్రచారంలో భాగంగా కొన్ని మీడియా ఛానల్లో గాని, సోషల్ మీడియాలో గాని బిజెపికి 17కి 17 సీట్లు గెలిపిస్తే హైదరాబాదును రెండో రాజధానిగా చేస్తా అన్నారు. దీని అర్థం ఇక్కడ ప్రజలందరూ గమనించాలి .హైదరాబాద్ అనేది తెలంగాణకు గుండెకాయ లాంటిది. తెలంగాణకు వచ్చే ఆదాయం సుమారు 50% హైదరాబాదు నుండి వస్తున్నది. దేశ రెండో రాజధానిగా చేస్తే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి అర్థం లేనట్టు అవుతుంది. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు అన్ని మనం చూస్తున్నవే, అక్కడ ప్రభుత్వాన్ని పాలన చేయకుండా బిజెపి కేంద్ర ప్రభుత్వం నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్ తో అడ్డుకుంటున్నారు .ప్రజలతో ఎన్నుకున్న ప్రభుత్వానికి అస్థిర పరుస్తున్నారు. రేపు ఇక్కడ కూడా అక్కడ మాదిరిగానే ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే నీ ఉద్దేశ్యమా. బూర నరసయ్య భువనగిరి



పార్లమెంట్ పరిధిలో బీసీ మరియు కులం అనే కార్డుతో ఎమోషనల్ డ్రామా క్రియేట్ చేస్తున్నారు. తను ఎంపీ ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో నియోజవర్గంలో ఒక్క బీసీ నేతను తయారు చేశావా, అదే మా నాన్నగారిపై ,నాపై ఆరోపనలు చేపిస్తున్నావు కదా, జనగామ నియోజకవర్గంలో మెజారిటీ బీసీ, ఎస్సీ ,ఎస్టీ నాయకులను తయారుచేసిన వ్యక్తి నాగపురి రాజలింగం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రఖ్యాత కొమరవెల్లి టెంపుల్ చైర్మన్ పదవిని ఒక ఎస్సీకి ఇచ్చిన ఘనత నాగపురి రాజలింగం . నీతి నిజాయితీకి కేరాఫ్ అడ్రస్ నాగపూర్ కుటుంబం. మాకు అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గం లో తిరగలేరు, ఇకనైనా ఈ పిచ్చి ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరిస్తున్నా. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో నేనే పాలిటెక్నిక్ కాలేజ్ తెచ్చావ్ అంటున్నావ్ కదా, వాస్తవంగా పాలిటెక్నిక్ కాలేజ్ 2014 ముందట అంటే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అనుమతులు ఇచ్చి నిధులు కేటాయించింది. తదనంతరం ప్రభుత్వం మారడంతో అది పూర్తయి దానిని 29 సెప్టెంబర్ 2016 నాడు అప్పటి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు. దీనిని నువ్వు సాధించారని చెప్పడం సిగ్గుచేటు ,అదే జనగామ లో ఎందుకు లేదు పాలిటెక్నిక్ కాలేజ్. ఇకనైనా విషపు ప్రచారాన్ని మానుకోవాలని కోరుకుంటున్నాను. ఏది ఏమైనా భువనగిరి పార్లమెంటు పరిధిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి రికార్డ్ స్థాయి మెజార్టీ తో గెలవడం ఖాయం అని అన్నారు

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

ప్రజా గొంతుక ఏప్రిల్ 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండలం మంగలిగుట్ట గ్రామంలో శుక్రవారం నాడు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి 25వ వార్షిక కళ్యాణ మహెూత్సవం కన్నుల పండగగా జరిగింది.ముందుగా ఉదయం 6 గంటలకు స్వామివారి అభిషేకాన్ని ఆ తర్వాత సుదర్శన యాగాన్ని నిర్వహించి అనంతరం స్వామివారి కల్యాణాన్ని అర్చకులు భార్గవాచార్యులు నేతృత్వంలోఆలయ ధర్మకర్త కేదారేశ్వరరావు సమ్మక్క దంపతులతో పాటు,రేపాక ప్రసాదరావు పద్ధం దీపక్ పడిగ ప్రశాంత్ దంపతుల జంటలు పీటలపై కూర్చుని స్వామి వారి కళ్యాణన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్,వీర గోపాల్ డాక్టర్ సుధాకర్ రావు,వై సాంబశివరావు,ఎన్ పి నాయుడు,ఎండీ రంజాన్,కుంజా జగన్ మండల వీహపి అధ్యక్షులు డాక్టర్ కె పి ఎస్ రాజు గొడ్ల రాజు,పద్దం



నరసింహారావు,అచ్చం రాంబాబు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీలం మధును గెలిపిద్దాం ప్రధానిగా రాహుల్ ని చేద్దాం

**నిడిగొండ శ్రీనివాస్ ను శాలువతో సత్కరించిన సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్**

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్: సిద్దిపేట/ బచ్చన్నపేట**

సిద్దిపేట జిల్లా నియోజకవర్గంలో ప్రచారంలో భాగంగా మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మదును గెలిపించాలని మెదక్ కిసాన్ కాంగ్రెస్ ఇంచార్జ్ నిడిగొండ శ్రీనివాస్, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్ పూజల హరి నీ కలిశారు. మెదక్ పార్లమెంట్ కిసాన్ కాంగ్రెస్ ఇన్చార్జిగా నియమితమైన నిడిగొండ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు , తెలియజేసి శాలువాలతో సత్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు ఈరోజు రైతులకు 2680 రూపాయల మద్దతు ధర ఎంఎస్పీ ధర ఉండవలసిందిగా 2200 ఉన్నది అంటే గత బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాల పరిపాలనలో రైతులు వేల కోట్ల రూపాయలను మోసపోయారని అన్నారు. మోడీ పాలల్లో రైతులకు లబ్ధి జరగలేదని రైతులకు రుణమాఫీ గత కేంద్ర ప్రభుత్వం గానీ గత రాష్ట్ర ప్రభుత్వాలు గాని చేయలేదని రైతుల సబ్సిడీలు ఇవ్వలేదని, అకాల వర్షాలు వడగండ్ల వర్షాలకు రైతులు నష్టపోతే రైతులకు ఏమాత్రం ఆదుకోలేదని అన్నారు. ఎంపీగా నీలం మధును గెలిపించుకొని పార్లమెంటుకు పంపి ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని చేద్దామని పిలుపునిచ్చారు. దానికి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడి కృషి అవసరమని



అన్నారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, సిద్దిపేట మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు జనార్దన్ రెడ్డి , చంద్రమౌళి గౌడ్ ఇతర కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గూడూరు శివశాంత్ రెడ్డి



**వలిగొండలో ఊడుచుకుపోయిన. బి ఆర్ ఎస్. పార్టీ**

**రేపో మాపో మరికొంతమంది బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి.జంపు**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గొల్లెపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్.బిఆర్ఎస్ జిల్లా నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో శివశాంత్ రెడ్డి అనుచర వర్గం 200 మంది అనుచరులతో శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు ఈ సందర్భంగా శివశాంత్ రెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ కోసం శాయశక్తుల పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

**రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలి.**

**ఏ.ఐ. పి .కె.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్**

**ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం**

కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్) రూపకల్పన చేసిన ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వహించేందుకు కుట్రలకు కోరుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాదరపెట్టే ప్రయత్నం చేస్తుందని సిపిఐ ( ఎంఎల్) మాసు లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.

ఈరోజు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి ఈ విధంగా మాట్లాడుతూ ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు.

నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం కార్మికులకు సమస్యలను మొదలైన అని అన్నారు.

1) ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు ఇవ్వాలి.

2) వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలి.

3) పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలి.

4) వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలి, రద్దు చేసిన ఆల్వేస్ లోను వెంటనే చెల్లించాలి.

5) ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలి. ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.

6) జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలి.

7) పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు. మంచినీళ్లు. టెంటు సౌకర్యం. వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలి. గడ్డ పలుగులు. పారలు. బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలి.8) ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీ వాళ్ళ అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి. ఈఎస్ఐ. పిఆర్సి ని అమలు చేయాలి అని గోకినపల్లి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. ఏఐపీకేఎంఎస్ పాలేరు డివిజన్ నాయకుడు చిర్రాభిక్షం ఐ ఎఫ్ టి యు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడి కత్తుల రామదాసు. అశోకు.గడ్డం లింగయ్య. పగిడి కత్తుల నాగేశ్వరరావు. పగిడి కత్తుల భారతమ్మ. రేణుకమ్మ. గడ్డం లింగయ్య. చిన్న పొంగు వీరస్వామి. కొండ సైదయ్య. దారెల్లి ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అఖీఖా వేడుకలలో పాల్గొన్న. నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటి రెడ్డి




**ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం**

నల్లగొండ జిల్లా:నాగార్జున నియోజకవర్గంబాలాజీ ఫంక్షన్ హాల్ నిడమనూర్ నందు

అనుముల మండలం, చల్మారెడ్డి గూడెం గ్రామ వాస్తవ్యులుషేక్ గౌస్ సోదరుడు జాని బాబా కుమార్తెల అఖిఖా వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు.అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం,సీనియర్ నాయకులు రావుల చిన్న బిక్షం యాదవ్, చల్మారెడ్డి గూడెం ఎంపీటీసీ రావుల రాంబాబు యాదవ్, మాజీ ఎంపీపీ అల్లిపెద్ది రాజు యాదవ్,జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు హలీం,అంజాద్ ఖాన్, అనుముల మండల ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ,మక్బుల్, జానపాటి కోటేష్ యాదవ్, మండలి శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి శుక్రవారం భారీగా చేరికలు జరిగాయి.జనగామ పట్టణ నాలుగవ వార్డ్ కౌన్సిలర్ మంత్రి సుమలత శ్రీశైలం మరియు బీఆర్ఎస్ నుండి జనగామ ముఖ్య నాయకులు ఆరుట్ల లోకమంతరెడ్డి,గుజ్జుల తుకారం,తొట్టె నర్సింగ్ యాదవ్ మరియు జనగామ పట్టణ యువకులు భారీగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగామ మండల పిఎసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,మేడ శ్రీనివాస్,జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,ధర్మ గోవర్ధన్ రెడ్డి,కాగితపురం మహేందర్ రెడ్డి, కైదాపురం రాజిరెడ్డి,బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,శివరాత్రి కుమార్,రవీందర్, గాజె అనిల్,శివరాత్రి అఖిల్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట్టలో బూర నర్సన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం


**ఢిల్లీలో మోడీ ,భువనగిరిలో బూర గెలుపు**

**పేద ప్రజల అభివృద్ధికి మలుపు**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు దరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో డీసీ తండాలో గడప గడపకు ప్రచారం చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ

నరమెట్ట మండలంలోని ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షులఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మన ప్రియతమ నేత విశ్వ గురువు పేదల పెన్నిధి అభివృద్ధి ప్రదాత నరేంద్ర మోడీ గారిని 3వసారి భారత ప్రధానమంత్రిగా చేయాలని మరియు పేదలకు అందుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.మోడీ ప్రభుత్వం వస్తేనే దేశాన్ని రక్షా అని ప్రపంచ దేశాలే భారతదేశం వైపు చూసే విధంగా గత పది సంవత్సరాల పాలన మన మోడీ ప్రభుత్వమని మరియు 500 సంవత్సరాల హిందువుల కళ అయినటువంటి రామ మందిరాన్ని నిర్మించిన ఘనత శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ది అని అన్నారు.గత పది సంవత్సరాలలో 370 ఆర్టికల్ ,మరియు త్రిబుల్ తలాక్ ,స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం,గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా పేద ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ,ఆయుష్మాన్ భారత్ కార్డు, ఫసల్ బీమా యోజన,దేశంలోని రైతులకి కిసాన్ సమృద్ధి యోజన,నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల్లో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందాయని అన్నారు.ముచ్చటగా



మూడోసారి ప్రధానిగా గెలిపిస్తే ఐదో ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారతదేశం మూడో ఆర్థిక వ్యవస్థ ఎదుగుతుందని మన దేశ భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీ గారిని ముచ్చటగా మూడోసారి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమం గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్, మండల కార్యదర్శి కొర్ర నరేష్,బిజెపి సీనియర్ నాయకులు భూక్య సురేష్,బూత్ అధ్యక్షులు భూక్య శ్రీనివాస్,జగపతి,హుస్సేన్ మరియు కార్యకర్తలు నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్,భారీ ర్యాలీ విజయవంతం చేయాలి

**- డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**



ఈ నెల 21వ తేదీ ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రులు భువనగిరి పార్లమెంటు ఎన్నికల సమన్వయ కర్త మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేస్తున్న సందర్బంగా జనగామ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమంను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోరారు.వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని కావున జనగామ నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్,మహిళ కాంగ్రెస్ అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు,అన్ని బూత్ కమిటీల సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులుఎస్సీ సెల్,ఎస్టీ సెల్,ఎన్.ఎస్.యు.ఐ,మహిళ విభాగాలు కార్మిక కర్షక మేధావులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జనగామ డిసిసి అధ్యక్షులు,జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు.

## నూతన టైలర్ షాపు ప్రారంభించిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 19**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డు లో రేణు ఆద్వర్యంలో గీతాంజలి బోటిక్ షాపు ను శుక్రవారం బొల్లారం బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, ఆయన సతీమణి లక్ష్మీ ఆనంద్ కృష్ణారెడ్డి లు ముఖ్య అతిథిలుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన డిజైన్ల ను రూపొందించి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా దిన దిన అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

## నీలం మధు ని మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ నాయకులు



**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 19**

మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను ఇస్నాపూర్ మైనార్టీ నాయకులు, మత పెద్దలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. చిట్కూల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంపు కార్యాలయానికి శుక్రవారం విచ్చేసిన వీరంతా నీలం మధు ముదిరాజ్ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో ముస్లిం మైనార్టీల తరపున తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అమీర్, అమీర్, మహమూద్, రహీం, తాహెర్, అబ్దుల్ గని, తన్వీర్, సలీం, ఆసిఫ్, మోబిన్, గౌస్, సాజిద్, హారిఫ్ పాల్గొన్నారు.

## రాష్ట్రము లా 45 డిగ్రీలు దాటిన ఎండలు



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్/నల్లగొండ

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటిపోయాయి. నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి, మంచిర్యాల జిల్లా హాజీపూర్‌లో అత్యధికంగా 45.2 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

ఈ ఏడాది ఇప్పటిదాకా ఇదే ఉష్ణోగ్రత అత్యధికం. 27 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకుపైనే నమోదయ్యా యి. గరిష్ట ఉష్ణోగ్రతలు అత్యధికంగా రికార్డవుతున్న నేపథ్యంలో రాష్ట్రం మొత్తా నికి హైదరాబాద్ వాతావ రణ కేంద్రం ఆరెంజ్ హెచ్చరిక జారీచేసింది.

రాష్ట్రంలో పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకా శముంది. ఆ జాబితాలో కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, జయ శంకర్‌భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలున్నాయి.

నిన్న రాత్రి 10:30గంటల వరకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ధర్మాసాగర్‌లో అత్యధికంగా 4.25 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైం ది. నిర్మల్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, నారా యణపేట జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసింది.మొత్తం మీద రాష్ట్రంలో 30 ప్రాంతంలో వర్షపాతం నమో దైంది. వచ్చే ఒకటెండ్రు రోజులు పలుజిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముంది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి.

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి నోట ఉద్యమకారుల మాట

**అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి**
**జై కొట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 19
ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో గొల్లేపల్లి తాజా మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గూడూరు శివశాంతి రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించినట్లుగానే ఎంపీ ఎన్నికల్లో కూడా తెలంగాణ ఉద్యమకారులు కసితో పని చేయాలని ఉద్యమకారులను గుర్తించడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని అభినందించారు ఎట్టి పరిస్థితిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అహర్నిశలు కష్టపడి రెండు పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడానికి ఫోరం తీవ్రంగా కృషి చేస్తుందని సంఘశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు మంటి రమేష్ మల్లం వెంకటేశం.నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య వలిగొండ మండల అధ్యక్షులు మారాగోని శ్రీనివాస్ గౌడ్ బొడిగె సుదర్శన్ కదిరిని స్వామి మట్టి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎలక్షన్ 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగం పై అవగాహన కార్యక్రమం




ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల:

స్వీప్ ( సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమం లో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎలక్షన్ – 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే తీమ్ తో శుక్రవారం రోజున ఉదయం 12 గంటలకు కోరుట్ల పట్టణంలో లోని రష్మీదర్ తేజ బి.ఎడ్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులచే ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్ మరియు మున్సిపల్ సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ స్థానానికి 2వ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు...

ప్రజా గొంతుక పెద్దపెల్లి :



02–పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి రెండవ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం వంశీ కృష్ణ తలా రెండు సెట్ లు, భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొంకటి లింగమూర్తి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మొదటి, రెండు రోజులు కలుపుకొని ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ప్రకటనలో పేర్కొన్నారు.

# నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

**కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జువ్వాడి నర్సింగరావు**

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శుక్రవారం రోజున నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ ఈనెల 22న కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందని ప్రజల వద్దకు ఓట్లు అడగడానికి వస్తుందో గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు నిలదీయాలని కోరారు గత రెండు రోజుల క్రితం కోరుట్ల నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారి చేరికను చూసిన మాజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నాయకులతో మాట్లాడడం ఎందుకు వస్తున్నారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క నాయకుని కూడా పట్టించుకోని కేసీఆర్ రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి నాయకులను కార్యకర్తలను కలుస్తూ మాట్లాడుతున్నారన్నారు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గానికి జగిత్యాల జిల్లాకు ఎన్ని నిధులు తీసుకువచ్చారో చెప్పాలని కోరారు ప్రజల యోగక్షేమాలు పట్టించుకోని నాయకులు ఇప్పుడు ఓట్లు అడగడానికి వస్తున్నారని వారిని ప్రశ్నించాలని కోరారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈనెల 22న జరగబోయే జీవన్ రెడ్డి నామినేషన్ కు కోరుట్ల నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో ప్రభుత్వం ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ తోపాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి కరంచంద్ కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం అన్వర్ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఎలిశెట్టి భూమారెడ్డి ఏంబేరి సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రిజ్వాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోగ్రాభి హమీద్ చిట్యాల లక్ష్మీనారాయణ నజ్జు దివాకర్ మ్యాకల నర్సయ్య రజి కటుకం చంద్రశేఖర్ తునికి సాయి వీరబత్తిని దశరథం ఆఇండ్ల గణేష్ కర్ణకర్ సందీప్ రియాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### ఉపాధి హామీ చట్టాని కాపాడుకుందాం.

# రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలి

**-ఏ.ఐ. పి .కె.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్**

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం




కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్) రూపకల్పన చేసిన ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వహించేందుకు కుట్రలకు కోరుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాదరపెట్టే ప్రయత్నం చేస్తుందని సిపిఐ ( ఎంఎల్) మాసు లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.

ఈరోజు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి ఈ విధంగా మాట్లాడుతూ ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు.

నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం కార్మికులకు సమస్యలను మొదలైన అని అన్నారు.

1) ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు ఇవ్వాలి.

2) వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలి.

3) పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలి.

4) వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలి, రద్దు చేసిన ఆల్వేస్ లోను వెంటనే చెల్లించాలి.

5) ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలి. ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.

6) జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలి.

7) పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు. మంచినీళ్లు. టెంటు సౌకర్యం. వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలి. గడ్డ పలుగులు. పారలు. బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలి.

8) ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీ వాళ్ళ అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి. ఈఎస్ఐ. పిఆర్సి ని అమలు చేయాలి అని గోకినపల్లి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. ఏఐపీకేఎంఎస్ పాలేరు డివిజన్ నాయకుడు చిర్రాభిక్షం ఐ ఎఫ్ టి యు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడి కత్తుల రామదాసు. అశోకు.గడ్డం లింగయ్య. పగిడి కత్తుల నాగేశ్వరరావు. పగిడి కత్తుల భారతమ్మ. రేణుకమ్మ. గడ్డం లింగయ్య. చిన్న పొంగు వీరస్వామి. కొండ సైదయ్య. దారెల్లి ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐఏఎస్ గా ఎన్నిక అయిన తరుణ్ నీ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**పరిగి బ్లాక్ బి అధ్యక్షుడు కుల్కచర్ల దళిత సంఘం అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్**
**సొసైటీ బ్యాంక్ పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య**

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజక వర్గ, పూడూర్ మండల పరిధిలోని, మంచన్ పల్లి గ్రామానికి చెందిన తరుణ్ యూపీఎస్సీ పరీక్షల్లో 231 ర్యాంక్ సాధించి ఐఏఎస్ గా ఎన్నిక కావడంతో వారి గ్రామానికి వెళ్లి పరిగి బ్లాక్ బి అధ్యక్షుడు కుల్కచర్ల మండల దళిత సంఘం అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ సొసైటీ బ్యాంక్ పిఏసి ఎస్ చైర్మన్ కనకం మొగలయ్య ఆధ్వర్యంలో ఐఏఎస్ సాధించిన తరుణ్ నీ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిగి నియోజకవర్గానికి గొప్ప పేరు తెచ్చారని తరుణ్ణి ఆదర్శంగా తీసుకొని పై చదువులు చదివి ఉన్నత శిఖరాలు వెళ్లాలని యువతను కోరడం జరిగింది తరుణ్ అందరికీ ఆదర్శం అని పేదరికం అందరికీ అడ్డు కాదని తరుణ్ నిరూపించారని తెలిపారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో దళిత సంఘం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నరసింహులు డి వెంకట్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు...

**- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

మే 18 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ, హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2024–2025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన (అనాథ) బాలికలు, తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని,

3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఎంపికైన బాలికలకు ఉచిత విద్య, వసతి కల్పించనున్నట్లు తెలిపారు.

ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు ), మరణ ధృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్, 2 పాస్పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం నందు శ్రీనివాస థియేటర్ ఎదురుగా గల బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 18వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా ....

## - ముఖ్య ప్రణాళిక అధికారి జి.రవిందర్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ తెలిపారు.

శుక్రవారం డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఉప సంచాలకులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలను ధర్మారం మండలంలోని రాచపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 397 లోని పి.లక్ష్మయ్య పొలంలో నిర్వహించడం జరిగింది.

పంట పొలంలో ఎంపిక చేసిన భూభాగంలో వరి పంటను 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగిందని, ఇందులో 24 కిలోల 250 గ్రాముల దిగుబడి వచ్చిందని అన్నారు.

అనంతరం గ్రామంలో ఐకెపి సెంటర్ ను పరిశీలించి దిగుబడుల వివరాలు, తేమ శాతం, ధరల వివరాలు తెలుసుకొన్నారు .

అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఆటోమేటిక్ వెథర్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఉపగణాంక అధికారులు, మండల ప్రణాళిక అధికారులతో సమావేశం నిర్వహించి అన్ని పంట కోత ప్రయోగాలు సూపర్విజన్ చేయాలని, ఇందులో వెరైటీలు, ధరలు అడిగి తెలుసుకోవాలని ఇట్టి ధాన్యము వినియోగం ఏ విధంగా జరిగిందో కూడా తెలుసుకోవాలని, యాన్యువల్ సర్వే ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ కు సంబంధించిన సర్వే ప్రగతి నివేదికలు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారులు శ్యాంసుందర్, నగేష్, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, గురువయ్య, షబానా,మండల ప్రణాళిక, స్టాటిస్టిక్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# ఎల్ టి ఆర్ 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.పూనెం

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

చర్ల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతంలో పకడ్బందీగా అమలు కావలసిన చట్టాలు పేపర్లకే పరిమితమయ్యాయి.. ఐదవ షెడ్యూల్ భూ భాగంలో ఏజెన్సీ ప్రాంతంలో 1/70 ఎల్ టి ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు మాత్రమే భూముల పై సంపూర్ణ హక్కులు ఉంటాయి అని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతలు భూములు క్రయవిక్రయాలు చేయకూడదని రాజ్యాంగంలో 1/70 చట్టం నిబంధనలు ఉన్నప్పటికీ గిరిజనేతరుల చేతివాటానికి అధికారులు యంత్రాంగం కూడా మయమర్చిపోతున్నారని ఆయన ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలకు రక్షణగా నిలవాల్సిన అధికారులే చట్టాలను బూచిగా చూపి బేరసారాలకు దిగుతున్నారని వ్యాఖ్యానించారు.ఇందుకు బలమైన సాక్ష్యాలు చర్ల మండల కేంద్రంలో యదేచ్ఛగా వెలుస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలు షెడ్యూల్ ఏరియాలో పరిమితికి మించి బహుళఅంతస్తులు నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు మాత్రం నమ్మకు నేరేడుతున్నట్టుగా వ్యవహరిస్తున్నారు తప్ప చర్యలు ఏమాత్రం తీసుకోవడంలేదని ఆయన ఆరోపించారు. పుట్టగొడుగుల వెలుస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణలు అధికారులు స్పందిచకపోతే మా ఆదివాసీ చట్టాలకై ఉద్యమ



బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ప. సారయ్య పాల్గొన్నారు మరియు తదితరులు పాల్గొన్నారు

# సమస్త మానవాళికి మార్గదర్శకం ఖురాన్

## -ఘనంగా ఈద్ మిలాప్ వేడుకలు

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

మానవ జీవన పరమార్థం,సర్వ మానవ సోదర్భావం,సౌభ్రాతృత్వం,రంజాన్ నెలలో ఉపవాసాలు,తదితర విషయాల పై జమాత్-ఇ- ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు ముజామిల్ ఇర్ఫాన్ అధ్యక్షత న పట్టణ అధ్యక్షుడు ఎం.ఎ.హెచ్ జావీద్ ఆధ్వర్యంలో స్థానిక ఎంబీ గార్డెన్ అవరణలో ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ,జమాత్-ఇ-ఇస్లామీ హింద్ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ హాజరయ్యారు.ముందుగా రంజాన్ మాసంలో ఖురాన్ విశిష్టతపై నిర్వహించిన పోటీల్లో గెలిపొందిన ముస్లిం విద్యార్థినీలకు గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.అనంతరం జమాత్-ఇ- ఇస్లామీ హింద్ విద్యాశాఖ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ భారత దేశము కుల మతాలకు అతీతంగా మానవులు అంతా సమానమేనని,అందరు కరుణ,దయాగుణం,క్షమాగుణంతో మెలగాలని పవిత్ర ఖురాన్ గ్రంధము భోదిస్తున్నదని తెలియపరిచారు.ఈపవిత్ర రంజాన్ మాసంలో రోజూ ఉపవాసం ఉండటం వలన ఆరోగ్యంతో పాటు, దైవభక్తి,ఇతరులపై సమాన భావం కలుగుతుందని పేర్కొన్నారు.పవిత్ర ఖురాన్ గ్రంధము సమస్త మానవాళికి మార్గదర్శకమని వారు తెలిపారు.

కాకా స్ఫూర్తితో అన్నివర్గాల ప్రజలకు సేవలందిస్తా

**-పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ**

భారత దేశంలో మాత్రమే సర్వమత సమ్మేళనం ఉంటుందని,విభిన్న మతాలు మరియు సంస్కృతుల గురించి తెలు సుకోవడానికి మరియు వివిధ రంగాల నుండి కొత్త స్నేహితులను ఏర్పరుచుకోవ డానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.మాజీ కేంద్ర మంత్రి గడ్డం వేంకట స్వామి (కాక) నాలుగు సార్లు పెద్దపల్లి ఎంపీగా,కేంద్ర మంత్రిగా ఈ




ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలందించారని గుర్తుచేశారు.కాకా స్ఫూర్తితో ఈ ప్రాంత ప్రజలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను బోరుబావులను నిర్మించడం తోపాటు అనేక సేవాకార్యక్రమాలను చేపట్టామన్నారు.తాము అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల మద్యే ఉంటూ ప్రజా సేవాచేస్తూనే ఉంటామన్నారు.అన్నివర్గాల ప్రజలకు సేవలందిచాలనే పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచానని ఈ ప్రాంత ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమాత్-ఇ-ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎ.హెచ్.జావీద్,సయ్యద్ అయాజ్,ఇక్బాల్ ఉస్సేన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య,కాంగ్రెస్ నాయకులు మందల సత్యనారాయణ రెడ్డి,తాడూరి శ్రీమన్నారాయ,ఎరుకల రమేష్,డాక్టర్ మల్లేశం,ఘన్ శ్యాం శారదా,సయ్యద్ మస్రత్,బొంకూరి కైలాసం,న్యాయవాది మల్లారెడ్డి,రామచంద్ర మిషన్ శిక్షలు రవిందర్ రెడ్డి, బాలసాని సతీష్ గౌడ్,ఉనుకొండ శ్రీధర్ పటేల్ తోపాటు పెద్ద సంఖ్యలోముస్లీంలు,ముస్లీం మహిళలు,హిందూ సోదరులు పాల్గొన్నా రు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన గూడూరు శివశాంత్ రెడ్డి

**వలిగొండలో ఊడుచుకుపోయిన. బి ఆర్ ఎస్. పార్టీ**

**రేపో మాపో మరికొంతమంది బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి.జంపు**


యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 19 జిల్లా బ్యూరో

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గొల్లెపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్.బిఆర్ఎస్ జిల్లా నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో శివశాంత్ రెడ్డి అనుచర వర్గం 200 మంది అనుచరులతో శు క్రవారం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు ఈ సందర్భంగా శివశాంత్ రెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ కోసం శాయశక్తుల పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ



భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ స్థానానికి 2వ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు...



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి రెండవ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం వంశీ కృష్ణ తలా రెండు సెట్ లు, భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొంకటి లింగమూర్తి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మొదటి, రెండు రోజులు కలుపుకొని ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ప్రకటనలో పేర్కొన్నారు.

## వలిగొండలో నేడు సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ పర్యటన

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 19 వలిగొండ.ప్రజా గొంతుక ప్రతినిధి




భువనగిరి సిపిఎం పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ వలిగొండ మండల కేంద్రంలో శనివారం ఉదయం ఏడున్నర గంటలకు పులిగిల్ల లో 10 గంటల వరకు.సాయంత్రం 6:00 నుండి 10 గంటల వరకు పొద్దుటూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరుగుతుందని వలిగొండ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరి పంగి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు

## ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూం ఏర్పాటు....

**- సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ఎన్నికల సందేహాల నివృత్తికి, ఫిర్యాదులు నమోదు చేయడానికి 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో 02-పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం లోని 025- పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సందేహాల నివృత్తి కొరకు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు నమోదు చేయడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతిరోజు 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని, ఎన్నికల నిర్వహణ పట్ల సందేహాలు, ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9398993638 నందు సంప్రదించాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థిగా నామినేషన్ చేసిన కొప్పుల ఈశ్వర్.




ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి నియోజకవర్గం లో పార్లమెంట్ స్థానానికి బి ఆర్ ఎస్ మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ శుక్రవారం నామినేషన్ దాఖలాలు చేశారు.కొప్పుల ఈశ్వర్ నామినేషన్ సందర్భంగా పెద్దపల్లిలోని అంబేద్కర్ చౌరస్తాలో భారీ రోడ్డు షో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో , బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్. పెద్దపల్లి జెడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్.మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దపల్లి నియోజకవర్గం నాయకురాలు దాసరి ఉష,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, కోలేటి దామోదర్ గుప్తా, రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, చిరుమల్ల రాకేష్, గంట రాములు కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు.పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష మాట్లాడుతూ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకి,ప్రజల కి. భద్రత లేకుంట పోయింది అని ఇచ్చిన హామీలన్నీ దొంగ హామీలు అని అన్నారు.మహిళలకి ప్రజలకి భద్రత కావాలంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అడుగులు ముందుకు వేయాలని ప్రతి ఇంటికి గడుప పడుపాకి వెళ్లి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి మన కొప్పుల ఈశ్వర్ ని గెలిపించికుందమని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది గురి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్**

ప్రజా గొంతుక న్యూస్ :




మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శుక్రవారం.యువత జనం కోసం గ్రూప్ లో దానికి సంబంధించిన సోషల్ మీడియాలో గ్రూప్ అడ్మిన్ ఎర్రబెల్లి రాజేష్ అనే వ్యక్తి అసభ్యకరమైన పోస్టులు పెట్టి పాత్రికేయులను ఇబ్బందికి గురి చేసిన రాజేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. చట్టం దినపత్రిక విలేఖరి దండు సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.రానున్న లోక్ సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల వారు పోలీస్ వారికి సహకరించాలని, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు పాటించి శాంతి పూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని, అనవసరంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టి , రాజకీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# ఇటుక బట్టీల యాజమన్యం పై చర్యలు తీసుకోవాలి

**- సిపిఎం ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్**

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్మికశాఖ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ. జిల్లాలో వున్న ఇటుక బట్టీల యాజమాన్యం కనీస భద్రత చర్యలు తీసుకవడం లేదని అన్నారు.రాఘవాపూర్, రంగాపూర్ గ్రామ పరిధిలో ఇటుక బట్టిలు వద్ద బుడిద నిల్వ ఉంచడం జరిగింది. రోడ్లపైన ప్రయాణంచె వాహన దారులకు గాలి ద్వార బుడిద నాహనాలపైకి వచ్చి ప్రమాదం చనిపోతున్నారు. ఇటుక బట్టీల వద్ద పనిచేసి కార్మికులకు సౌకరాలు లేవు.తీవ్రమైన ఎండకు ఎండడు పనిచేపిస్తున్నారు. మంచినీటి సౌకర్యం లేదు, వైద్యం కేవలం ఆర్, ఎ,పిలతో చూపించి ఇటుకబట్టీల కార్మికుల చావులకు కారణం అవుతున్నారు. బాత్రులుంలు లేవు బహిరంగా ప్రదేశంలో స్నానాలు, చేయాల్సిన పరిస్థితి ఉంది.కార్మికుల పిల్లలకు చదువులకు కనీస సౌకర్యాలు లేవు.కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటు బౌతిక దాడులకు పాల్పడుతున్నారని ప్రభుత్వ అధికారులు స్పందించి జిల్లాలో ఉన్న ఇటుక బట్టిల పై విచారణ జరిపి ఇటుక బట్టీల యాజమాన్యం పై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్,సురేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్ కరీంనగర్ కు రాక

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్ శనివారం కరీంనగర్ కు రానున్నారు. ఉదయం10.30 ని. లకు హైదరాబాద్ నుండి బయలుదేరి 11.30 ని. లకు మైసమ్మగూడ, కొంపల్లిలోని నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల 13వ గ్రాద్యుయేషన్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మధ్యాహ్నం 3:30 ని. లకు మంకమ్మతోటలోని స్వగృహంనకు చేరుకుంటారు. సాయంత్రం 5-00 గంటలకు కరీంనగర్ లోని వెంకట్ ఫౌండేషన్ (బాలగోకులం) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు.

మరుసటి రోజు (ఆదివారం) మంకమ్మతోటలోని స్వగృహంలో ఉదయం సివిల్ సర్వీసెస్ - 2023 ఫలితాలలో విజయం సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన నందాల సాయికిరణ్ (27వ ర్యాంకు), కొలనుపాక సహన (739 వ ర్యాంక్) లకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి సన్మానం చేస్తారు. తర్వాత వారి కుటుంబ సభ్యులతో కలిసి అల్పార విందులో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11-00 లకు చింతకుంట, దాసరి విజయ కన్వెన్షన్ లో జరిగే శ్రీరామ్ అరుణశ్రీ - సుధాకర్ ల కుమార్తె అఖిల (హైకోర్టు న్యాయవాది) - మణికుమార్ ల వివాహ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం తిరిగి హైదరాబాద్ కు వెళ్తారు.

# తెలంగాణ తూర్పు కాపు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

గొంతుక న్యూస్

ప్రతినిధి రామంతపూర్ ఉప్పల్

తెలంగాణ తూర్పు కాపు హక్కుల పరిరక్షణ సమితి విద్యా విజ్ఞాన అభివృద్ధి గౌరవనీయులైౖ సీఎం రేవంత్ రెడ్డి గారికి వినమ్రంగ మనవి చేస్తున్నాము శ్రీకాకుళం జిల్లా వాసుల ముఖ్యమైన సమస్యలు తెలంగాణలో తీసిన 26 కులాల తూర్పు కాపులను మళ్లీ తెలంగాణలో కలపాలని కోరుతున్నాము అదేవిధంగా తూర్పు కాపులను ఓబీసీ రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్రమంతా అమలు జరగాలి మరియు పార్లమెంట్లో ఓ బీసీ బిల్లు చట్టం చేసి గెజిటెడ్ నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలని కోరుతున్నాము అదేవిధంగా 26 కులాలని తూర్పు కాపులని తెలంగాణలో కలపాలని మనవి చేస్తున్నాము అదేవిధంగా శ్రీకాకుళం జిల్లా వాసులం ఎంతోమంది తెలంగాణలో నివసిస్తున్నాము కానీ ఇప్పుడు వరకు తూర్పు కాపు సంఘానికి కానీ శ్రీకాకుళం జిల్లా వాసులు గాని ఇప్పుడు వరకు ఒక కమిటీ హాల్ స్థలాన్ని గాని గవర్నమెంట్ మాకు కేటాయించలేదు ఇప్పుడుకైనా గవర్నమెంట్ కి మనవి చేస్తున్నాము ఒక కమిటీ హాల్ స్థలాన్ని కేటాయించి కమిటీ హాల్ కట్టించవలసిందిగా సీఎం గారికి రేవంత్ రెడ్డి గారికి మేము అందరం శ్రీకాకుళం జిల్లా వాసు అందరం మనవి చేయడం జరుగుతుంది



దయచేసి మా సమస్యలన్నీ చూసి మీరు పరిష్కరించాలని సవినయంగా వేడుకుంటున్నాముతెలంగాణ తూర్పు హక్కుల పరిరక్షణ సమితి ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్.


## చెన్నూర్ నియోజకవర్గంలో

# బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

### -మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం శుక్రవారం కోటపల్లి మండలం నుండి టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రైతు సమన్వయ సమితి సభ్యులు మండలంలోని టీఆర్ఎస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ కృష్ణ. మద్దతుగా కాంగ్రెస్ పార్టీలో చేరినారు వీరికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మూలరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# మిఠాయిశంకర్,వారి కుటుంబసభ్యులఆధ్వర్యంలో...

**శ్రీ గోవింద స్వామి వారి ఆరాధన కార్యక్రమం.**

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



శ్రీ గోవిందస్వామి ఆరాధన
స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర చైత్ర శుద్ధ ద్వాదశి శనివారము 20-4-2024 తేదిన
వల్లూరు గ్రామము
ఇటిక్యాల మండలము,
జోగులాంబ గద్వాల జిల్లా నందు.
శ్రీ గోవిందస్వామి ఆరాధన
జరుపబడును. కావున భక్తాదులు విచ్చేసి తీర్థప్రసాదములు స్వీకరించ ప్రార్థన. తేది 20-4-2024 శనివారం ఉదయం 10-00 గంటలకు అభిషేకము.
అన్నదానము :
పూజా అయిన తరువాత
12-00 గంటలకు అన్నదాన కార్యక్రమము జరుగును.
ఇట్లు
శంకర్ మిఠాయి వారి కుటుంబ సభ్యులు
కర్నూలు.

స్వస్తిశ్రీక్రోధినామసంవత్సరం చైత్ర ద్వాదశిని పురస్కరించుకొని,శనివారం కర్నూలు నివాసి, వ్యాపారవేత్తశంకర్,మిఠాయి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలోజోగులాంబ గద్వాలజిల్లా,అలంపురం నియో జకవర్గం ఎర్రవల్లి మండలం వల్లూరు గ్రామం సమీపంనగలశ్రీ గోవింద స్వామి వారి ఆశ్రమములో ఏప్రిల్ 20.2024 శనివారం ఆరాధన కార్యక్రమం, ఉదయం10.00గంటలకు అభిషేకం అనంతరం తీర్థప్రసాదములుఅందజేయబడును. పూజా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం మధ్యాహ్నం 12.00గంటలకు అన్నదానకార్యక్రమంనిర్వహిస్తామని శంకర్ మిఠాయి వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. కావున సమస్త భక్తాదులందరూ పూజ మరియు అభిషేకం కార్యక్రమంలో పాల్గొనితీర్థప్రసాదములు స్వీకరించి ఆరాధన కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని శంకర్ కుటుంబసభ్యులుతెలియజేశారు.శ్రీ గోవిందస్వామి ఆరాధన, 20-4-24 శనివారం వల్లూరు గ్రామంలో జరగనున్నది. కావున తామందరు రావాలని మనవి. ఇట్లు శంకర్ మిఠాయి శ్రీనివాసులు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చెర్మెన్ గా...

## సబ్బు రాజకుమారి నియామకం



ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకీ సంబంధించిన అమ్మ ఆదర్శ పాఠశాల నూతన చెర్మెన్ గా సబ్బు రాజకుమారి సతీష్ ని ఏకగ్రీవంగా ఎన్నికయైనట్లు తెలియజేసారు.ఈ నేపథ్యంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పెద్దపల్లి ఎమ్మెల్యే కాంపు ఆవరణలో శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్గా ఎన్నికైన సబ్బు రాజకుమారి సతీష్ అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజులలో కొత్తపల్లి పాఠశాలను అన్ని వసతులతో పూర్తిగా అభివృద్ధి చేయాలని వారు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సౌకర్యార్థం అన్ని వసతులు కల్పంచడానికి ప్రజా ప్రతినిధి గా ప్రభుత్వ%శీ% తో మాట్లాడి చేయించడానికి ముందుంటామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్నారు.

# గిట్ల ముకుంద రెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా...



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ. గిట్ల ముకుంధర్ రెడ్డి కి నివాళులు అర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే శుక్రవారం పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ గిట్ల ముకుంద రెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం అయిన కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలోని వారి ఘాటు వద్ద వారి కుటుంబ సభ్యులతో, కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిట్ల అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న వృద్ధురాలు

ప్రజా గొంతుక ఓదెల :



ఓదెల గ్రామానికి చెందిన చింతం లక్ష్మి వయసు 74 భర్త పేరు చంద్రయ్య వయసు 80 తన ఫిజికల్గా ఆరోగ్యపరంగా బాగా లేకపోవడంతో నిత్యం ఇంట్లో ఏదో రకమైన ఇబ్బందులను భరించలేక శుక్రవారం ఐదు గంటలకు లేచి నాగులకుంట వెనకాల ఉన్న బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది అని గ్రామస్తులు తెలిపారు వెంటనే పొత్కపల్లి ఎస్ఐకి సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టంకి పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ లక్ష్మీ రాజం గౌడ్ తెలిపారు.

## జమ్మికుంట పట్టణ

# సీఐ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట



హుజురాబాద్ నియోజవర్గం జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి చౌరస్తా వద్ద జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో ఎలక్షన్ కోడ్ లో భాగంగా కేంద్ర బలగాలతో వాహన తనిఖీలు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఇట్టి తనిఖీలో మద్యం సేవించి వాహనం నడిపే ముగ్గురిపై. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు అయినట్టు. జమ్మికుంట సిఐ తెలిపారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన త్రిబుల్ రైడింగ్ చేసిన. మద్యం సేవించి వాహనాలు నడిపిన. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని. అలా ఇచ్చిన ఎడల వాహన యాజమానిపై కేసులు నమోదు చేస్తామని. నేరస్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

# అవినీతికి మూలాధారం బీజేపీ

సాధారణ ఎన్నికలపై సీపీఐ(ఎం),వామపక్షాల వైఖరి ఏమిటి?
పదేళ్ల మోడీ పాలనలో భారత లౌకిక ప్రజాస్వామిక రిపబ్లిక్, అస్తిత్వ ముప్పునెదుర్కొంటున్న తరుణంలో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. రాజ్యాంగానికి మూల స్తంభాలైన లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సమాఖ్య వ్యవస్థ, సామాజిక న్యాయాల్ని కూల్చుతున్న తీరును భారతదేశం చూస్తున్నది. పార్లమెంట్‌లో ఆధిక్యత, రాజ్యాధికారాలను దుర్వినియోగపర్చడం ద్వారా శ్రామికుల హక్కుల్ని హరించేందుకు, అసమాన సమాజాల్లో భారత్‌ను ఒక సమాజంగా మార్చేందుకు, ప్రజల్ని మత ప్రాతిపదికన విభజించి, విషపూరిత మతతత్వ భావ జాలాన్ని రుద్దడానికి నిరంకుశ, మతతత్వ మోడీ పాలన ఫాసిస్ట్ విధానాల్ని ఉపయోగిస్తున్నది. ”ప్రజలమైన మనం” ఓటు ద్వారా రాజ్యాంగం నిర్దేశించిన భారత రిపబ్లిక్ యొక్క లౌకిక, ప్రజాస్వామిక లక్షణాన్ని రక్షించగలమా లేదా అనేది ఈ ఎన్నికల ఫలితాలు నిర్ణయిస్తాయి.

అవినీతిని సమర్ధించేందుకే 'ఇండియా' కూటమి ఐక్యంగా ఉందన్న బీజేపీ వైఖరి పై మీ స్పందన ఏమిటి?
ఇది హాస్యాస్పదమైన ఆరోపణ. 'ఇండియా' కూటమిలో కొన్ని పార్టీల నాయకులపై సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలు అవినీతి కేసులు బనాయిస్తే, ఆ నాయకులు బీజేపీలో చేరిన వెంటనే ఆ ఆరోపణలన్నీ మాయమవుతాయి. దేశంలో అవినీతికి మూలం, మోడీ నాయకత్వంలోని బీజేపీ అనేది వాస్తవం.

వామపక్షాలు, దాని ఎన్నికల ఎత్తుగడలు, బీజేపీ ఓటమి లక్ష్యంలో తమ పాత్రను పోషిస్తాయా? కేరళలో వామపక్షాలు, కాంగ్రెస్ మధ్య పోటీ, పశ్చిమ బెంగాల్‌లో త్రిముఖ పోటీ ఉంది. ఇవి, బీజేపీని ఓడించే లక్ష్యాన్నెలా నెరవేరుస్తాయి?
భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, భారత రిపబ్లిక్ లౌకిక ప్రజాస్వామిక స్వభావాన్ని కాపాడేందుకు, బీజేపీని ఓడించే లక్ష్యంతో ఇటీవల 'ఇండియా' కూటమి, ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో భారీ ప్రదర్శన నిర్వహించింది. ఈ కూటమిలోని కొన్ని పార్టీల మధ్య వైరుధ్యాలున్నాయి. అయితే అలాంటి వైరుధ్యాలు కొత్తేమీ కాదు. ముఖ్యంగా ఇలాంటి వైరుధ్యాల కారణంగానే బీజేపీ బలహీనపడి, ఎన్నికల్లో ఓటమి పాలైంది. రాజకీయాలంటే అంక గణితం కాదనే విషయం గుర్తుంచుకోవాలి. కేరళలో సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్డీఎఫ్, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూడీఎఫ్ మధ్యనే పోటీ నెలకొన్న ఫలితంగా బీజేపీ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం లేదు. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బీజేపీకి మాత్రమే లబ్ది చేకూర్చుతుంది. త్రిముఖ పోటీలోని వామపక్షాలు-కాంగ్రెస్‌ల కలయిక బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్‌లను ఎదుర్కొంటుంది. ఈ త్రిముఖ పోటీ, బీజేపీ ప్రయోజనం పొందకుండా అడ్డుకుంటుంది. ఢిల్లీలో, ఇతరచోట్ల ఆప్, కాంగ్రెస్‌ల మధ్య అవగాహన ఉన్నప్పటికీ పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు విడిగా పోటీచేస్తున్నాయి. ప్రతి రాష్ట్రంలో బీజేపీ ఓటమికి ఎన్నికల సర్దుబాట్లు జరుగుతున్నాయి.

జేడీ(యు), ఆర్ఎల్డీ, పల్లవి పటేల్ అప్నాదళ్, ప్రకాష్ అంబేద్కర్ వీబీఏల నిష్క్రమణ, ఎన్సీపీలోని చీలికను మీరు పెద్ద తిరోగమనంగా చూస్తారా? ఎంత వరకు విపక్షాల కూటమి పుంజుకుంటుంది?
'ఇండియా' కూటమి నాయకులంతా కలిసి ఉండడం వల్ల (చాలా ముఖ్యం అయినప్పటికీ) మాత్రమే ఈ కూటమి ఐక్యంగా ఉండటం కాదు. భారతదేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న ప్రజల మధ్య ఐక్యతే ఈ కూటమి ఐక్యతలోని ముఖ్యమైన అంశం. దీనిని ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో చూశాం. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలన్న ప్రజల ఆకాంక్షే, ఎమర్జెన్సీ ప్రతిఘటనను బలోపేతం చేసి, అన్ని పార్టీల నాయకులు ఏకం అయ్యేలా ఒత్తిడి తెచ్చింది. ఆ దృష్టితో చూస్తే, 'ఇండియా' కూటమి క్షేత్రస్థాయి నుంచి పుంజుకుంటున్నది. ”భారత్ ఐక్యంగా ఉంటుంది, 'ఇండియా' గెలిస్తుంది” అనే ప్రజాదరణ పొందిన నినాదమే దీనికి నిదర్శనం.

'ఇండియా' కూటమికి ఒక ఉమ్మడి మ్యానిఫెస్టోను తీసుకొచ్చే అవకాశం ఉందా? అత్యంత ధనికుల పైన, సంపదపైన పన్నులు, వారసత్వ పన్ను విధించాలనీ, ప్రభుత్వ రంగ పెట్టుబడుల ఉపసంహరణ గురించి, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు లాంటి సూచనలు మీ మ్యానిఫెస్టోలో సూచించారు. మీ భాగస్వామ్య పార్టీలు వీటిని అంగీకరించకపోవచ్చేమో?
'ఇండియా' కూటమిలోని పార్టీలకు ప్రత్యేకమైన మ్యానిఫెస్టోలుండడం సహజం. ఎన్నికలు సమీపించే సమయానికి కేంద్రంలో ఏర్పడబోయే



ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వం చేపట్టే కనీస ప్రాథమిక చర్యలతో ఒక ఉమ్మడి ఎజెండాను విడుదల చేస్తారు. **1996**లో యునైటెడ్ ఫ్రంట్, **1999**లో ఎన్డీయే లేదా **2004** లో యూపీఏ ప్రభుత్వాలు ఏర్పడినపుడు జరిగిన విధంగానే, ఒకసారి ప్రభుత్వం ఏర్పడినపుడు ఒక ఉమ్మడి కనీస కార్యక్రమాన్ని రూపొందిస్తారు. కొన్ని పార్టీలకు, కొన్ని సమస్యలపై ప్రత్యేక వైఖరులు ఉన్నప్పటికీ 'ఇండియా' కూటమిలోని పార్టీలన్నీ కలిసి ఒక అంగీకారానికి వచ్చిన కనీస ఉమ్మడి ఒప్పందం ఒకటి ఉంటుంది.

ఈడీ చర్యల్ని నిరోధించాలని, పీఎంఎల్ఏ, ఉపా చట్టాల్ని రద్దు చేయాలని మీ పార్టీ మ్యానిఫెస్టోలో పిలుపునిచ్చింది. ఈ రెండు చట్టాల్ని యూపీఏ పాలనలో మరింత కఠినతరం చేశారని మీ పార్టీ గుర్తించింది. అవినీతిని, తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు మాత్రమే ఈ చట్టాల్ని వినియోగిస్తున్నట్టు బీజేపీ చెపుతున్నది. ఈ చట్టాల దుర్వినియోగం గురించి మాత్రమే 'ఇండియా' కూటమి ఆందోళన చెందుతుందా? లేక దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు నిబంధనల పుస్తకం నుండి వాటిని తొలగించాలని కోరుకుంటుందా?
మోడీ ప్రభుత్వం తెచ్చిన సవరణల ద్వారా ఈ రెండింటినీ ఆయుధాలుగా ఉపయోగించారు కాబట్టి ఈడీ చర్యల్ని నిరోధిస్తూ, పీఎంఎల్ఏ, ఉపా చట్టాలను రద్దు చేయాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది.ఈ రెండు చట్టాలు (బెయిల్ పొందడానికి) అనాగరికమైన నిబంధనలు కలిగి ఉన్నాయి. ఈ రెండు కలిసి న్యాయశాస్త్ర సూత్రాన్ని, న్యాయాన్నందించే ప్రాథమిక నియమాన్ని తలకిందులు చేశాయి. ఈ నిబంధనలు అమల్లోకి వచ్చేంతవరకు, నేరం రుజువయ్యేంతవరకు ఒక వ్యక్తి నిర్దోషి అని మనకు న్యాయశాస్త్రం తెలియ జేసింది. నేడు, ఒక వ్యక్తి తాను నిర్దోషి అని రుజువు చేసుకునేంత వరకు, దోషిగానే ఉంటాడు. ఈ కారణంగానే ఎలాంటి అభియోగాలు మోపబడకుండానే ప్రజలు జైళ్ళలో మగ్గుతున్నారు. భీమా కోరేగావ్ కేసులో వలె ఛార్జ్ షీట్ వేయకుండానే అనేకమంది పౌరులు సంవత్సరాల పాటు నిర్బంధంలో ఉంటున్నారు. కాబట్టి ఈ అనాగరిక నిబంధనలు పోవాలి.

**2024**లో భారతదేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతాయా? ఈ సవాల్‌ను ఎదుర్కోవడంలో ప్రతిపక్షాల వ్యూహం ఏమిటి?
అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే స్వేచ్ఛగా, నిష్పక్షపాతమైన ఎన్నికల నిర్వహణలో ముఖ్యమైన అంశం. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేయడం ద్వారా దానికి ఇప్పటికే తీవ్ర విఘాతం కలిగింది. ఇది బీజేపీకి భారీ ప్రయోజనాల్ని సమకూర్చింది. ఎన్నికల బాండ్లతో పాటు ఎలాంటి లెక్కలు, ఆడిట్ లేని, పూర్తి పారదర్శకత లేని ”పీ.ఎం కేర్స్” నిధులున్నాయి. ఇది ప్రధాని ఆధ్వర్యంలో ఒక ప్రయివేట్ నిధిగా ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిధి **10** వేల కోట్ల రూపాయలున్నట్లు సమాచారం. ఆ విధంగా బీజేపీ అవసరానికి మించిన ప్రయోజనాలు పొందింది. శక్తివంతులకు ప్రవర్తనా నియమావళి నమూనా వర్తించే పరిస్థితి లేదు.

ఎన్నికల బాండ్ల పథకం ద్వారా నిధులను తీసుకోబోమని మీ పార్టీ ప్రకటించింది.దానికి కారణం ఏమిటి?
**2017**లో ఎన్నికల బాండ్ల పథకాన్ని ఆర్థిక బిల్లులో భాగంగా చట్టవిరుద్ధంగా, రహస్యంగా పార్లమెంట్ ముందుకు తెచ్చినప్పుడు సీపీఐ(ఎం) వ్యతిరేకించింది. పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా ఇతరులతో కలిసి నేను రాజ్యసభలో ప్రతిపక్షాన్ని నడిపించాను. దీనిని మేము రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేయడంగా పరిగణించి, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ఇలాంటి ప్రక్రియ ద్వారా నిధులను సమకూర్చుకునే పార్టీ కాదు సీపీఐ(ఎం) అని ప్రకటించాం.

ఎన్నికల బాండ్ల నిషేధం అందరికీ సమాన అవకాశాల కల్పనకు హామీ ఇస్తుందా? లెక్కల్లో చూపించని డబ్బు కూడా భారీగానే ఉందనే భావన ఉంది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగవిరుద్ధమన్న సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించాలి. అయితే ఇంతకుముందే ఈ తీర్పు వచ్చి ఉండాల్సింది. పథకం వివరాలు స్పష్టంగా నిర్ధారించిన అంశాలు:
ఏ) ఈడీ, సీబీఐ, ఐటీ లాంటి ఏజెన్సీల దుర్వినియోగం ద్వారా దోపిడీకి పాల్పడటం,
బీ) భారీ విరాళాలకు ప్రతిఫలంగా ప్రాజెక్టులు, అడ్డంకుల తొలగింపులు మంజూరుచేసే ప్రేమపూర్వక ఒప్పందాలు,
సీ) అనేక సంస్థలు తమ ఆస్తి అప్పుల పట్టికలో చూపిన లాభాల కంటే అనేక రెట్లు ఎన్నికల బాండ్లు కొనడంతో భారీగా మనీ ల్యాండరింగ్‌కు పాల్పడ్డాయి. ఈ మూడు అంశాలపై వీలైనంత త్వరలో స్వతంత్ర సంస్థల ద్వారా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) కోరుతుంది.

ఆదాయపు పన్నుల శాఖ మీ పార్టీకి నోటీసులు పంపడం దైనందిన చర్యల్లో భాగమా లేక వేధించే ఉద్దేశ్యమా?
సీపీఐ(ఎం) తిస్సూర్ జిల్లా కమిటీ బ్యాంక్ ఖాతాను స్తంభింపజేయడం, ఎన్నికల సమయంలో పార్టీని వేధించేందుకు తీసుకున్న ముందస్తు చర్య. ఈ ఖాతా వివరాలు రాష్ట్ర స్థాయిలో ఏకీకృతం చేయబడిన దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ ఖాతాల్లో భాగంగా ఉంది. ఇవి జాతీయ స్థాయిలో ఆదాయ పన్నుల శాఖకు, భారత ఎన్నికల కమిషన్‌కు చట్ట ప్రకారం సమర్పించడం జరుగుతుంది, వాటిని వారి వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. ఏడాది పొడవునా ఎలాంటి ఆక్షేపణలు కూడా వ్యక్తం కాలేదు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభంలో ఇలా జరగడం రాజకీయ ప్రేరేపితంగా అర్థం చేసుకోవాలి. త్రిస్సూర్ నియోజకవర్గంలో బీజేపీ పోటీ చేయడం యాదృచ్ఛికమా? ఖాతా స్తంభింపచేసిన చర్యను ఖండిస్తూ, ఎన్నికల సమయంలో ఇలాంటి చర్యలకు భారత ఎన్నికల కమిషన్ ఎలా అనుమతించి, ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాల కల్పనకు ఎందుకు విఘాతం కలిగిస్తుందో అడుగుతూ లేఖను కూడా రాశాం.

# పరిశ్రమల్లో 'చితి'కి పోతున్నారు!

పరిశ్రమల్లో 'చితి'కి పోతున్నారు!ఏప్రిల్ 3న సాయంత్రం 5గంటలకు పెద్ద పేలుడు శబ్దాలు, దట్టమైన పొగలు, అరుపులు, ఆర్తనాదాలు చుట్టుపక్కల గ్రామాల భయాందోళనలు%ా% కనుచూపు మేర ఏం కనిపించటం లేదు. ఏదో పెద్ద ప్రమాదమే జరిగి ఉంటుందని స్థానికులు పరిశ్రమల వద్దకు ఉరుకులు, పరుగులు. అయితే తమవారికి ఏమైందోననే ఆందోళన ఒకవైపు, మరోవైపు రక్షించేవారి కోసం ఎదరుచూపు? ఇలా ఏడుపులు,పెడబొబ్బలతో ఆ ప్రదేశం దద్దరిల్లింది. కానీ ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ అక్కడికి రాలేదని బంధువులు ఆవేదన వ్యక్తం చేయడం చూస్తే కార్మికుల ప్రాణాలకు విలువే లేదా? అనే సందేహం రాకమానదు.

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ గ్రామ శివారులోని ఎస్బీ ఆర్గానిక్ పరిశ్రమలో ఇటీవల రియాక్టర్ పేలిన ఘటనలో పరిశ్రమ డైరెక్టర్‌తో పాటు మరో ఐదుగురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 16 మంది పైగా కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో అత్యధికంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వలస కార్మికులే ఉన్నారు. పరిశ్రమలో పేలుడు ఘటన జిల్లాలో సంచలనమైంది.ఒక్కసారిగా ప్రజానీకం ఉలిక్కిపడింది. వెంటనే జిల్లా ప్రభుత్వ యంత్రాంగం స్పందించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి పోయింది. ఉన్నఊళ్లో ఉపాధి లేక పొట్టచేత పట్టుకొని ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి పరిశ్రమల్లో చితికిపోతున్నారు. కుటుంబాలను పోషించుకోవడానికి వేరే మార్గం లేక అరకొర సౌకర్యాల మధ్యే బతుకులీడుస్తున్నారు. వారికి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారికి కల్పించాల్సిన సౌకర్యాల పట్ల యజమానులు నిర్లక్ష్యం చేయడంతో కార్మికులు నిండు ప్రాణాలను కోల్పోతున్నారు. బతుకుదెరువు కోసం అయినవారితో వచ్చి స్వస్థలాలకు విగతజీవులుగా పోవడం కడు శోచనీయం.

ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పటాన్‌చెరు పేరుగాంచింది. ఈ పారిశ్రామిక ప్రాంతం మినీ ఇండియాను తలపిస్తుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు పరిశ్రమల్లో పనులు చేసుకుంటూ కుటుంబాల్ని పోషించు కుంటున్నారు. హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటంతో సంగారెడ్డి జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న విషయం తెలిసిందే. అయితే జిల్లాలో పటాన్‌చెరు, పాశమైలారం, బొల్లారం, కాజిపల్లి, గడ్డపోతారం, బోరపట్ల, కొండాపూర్, సదాశివపేట, జహీరాబాద్‌తో పాటు 24 పారిశ్రామికవాడలున్నాయి. జిల్లాలో 1300 పైగా భారీ, మధ్య తరహా, చిన్న పరిశ్రమలు ఉన్నాయి. పరిశ్రమల్లో 3 లక్షలకు పైగా కార్మికులు పని చేస్తున్నారు. ఇందులో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్నవారే ఎక్కువ. పరిశ్రమల యజమానులు కార్మికుల రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం మూలానా ఈ రెండేండ్లలో జరిగిన ప్రమాదాల్లో 72 మంది కార్మికులు మృతిచెందారు. ఈ ప్రమాదాలు అత్యధికంగా బల్క్ డ్రగ్స్ ఫార్మా కెమికల్ ఇండస్ట్రీస్‌లోనే ఉంటున్నాయి. వీటిలోనే 40 వరకు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.ఇప్పటివరకు చనిపోయినవారిలో ఇక్కడే ఎక్కువ. ఈ ఘటనలు మచ్చుకు మాత్రమే. బయటకు రానివి, తెలియని ఎన్నో? 72 మంది కార్మికులు చనిపోయి, 225 మంది క్షతగాత్రులయ్యారని మీడియాలో ప్రసారమవుతున్నా పాలకుల్లో స్పందన లేదంటే కార్మికులంటే వారికి ఎంత చిన్నచూపో అర్థమవుతుంది.

పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల సంక్షేమం మరిచి ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నాయి. 2023 అక్టోబర్‌లో ఐడీఏ బొల్లారంలోని అమరల్యాబ్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు చనిపోగా, రోజుకొకరు చొప్పున మరో ముగ్గురు మృతిచెందారు. ఏడాది క్రితం గడ్డ పోతారం పారిశ్రామిక వాడలోని మైలాన్ పరిశ్రమలో ఇద్దరు కార్మికులు సజీవ దహనమయ్యారు. మార్చి 4 నుంచి 10 వరకు జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగానే గుండ్లమాచనూర్ పరిధిలోని కొవలెంట్ పరిశ్రమలో ప్రమాదాలు జరిగి ఇద్దరు కార్మికులు మృతిచెందారు, మరి కొంత మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవల కాలంలో ఈ పరిశ్రమలో మూడుసార్లు ప్రమాదాలు జరిగి ఐదుగురి వరకు చనిపోయారు. గత నెల పాశమైలారం సిఎంహెచ్ పరిశ్రమలో ప్రమాదం జరిగి ఒక కార్మికుడు మృతిచెందగా 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఘటనా స్థలాన్ని పరిశీలిస్తే యాజమాన్య లోపాలే ఎక్కువ కనిపించాయి. ఇలాంటి ఘటనలు మరెక్కడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరిశ్రమల యజమానులకు వారు ఆదేశాలిచ్చారు. అయినా నిత్యం ఏదో ఓ చోట ప్రమాదం జరుగుతూనే ఉంది. బొల్లారం అమర్ కెమికల్, పాశమైలారంలోని మోనాక్షి లైఫ్ సైన్సెస్, ట్రైడ్ పరిశ్రమ, జిన్నారం మండలంలోని మైలాన్, లీ ఫార్మాలో భారీ ప్రమాదాలు జరిగాయి. ఫసల్వాది గణపతి షుగర్ పరిశ్రమలో కార్మికుడు మృతిచెందగా, బోర్పట్ల అరబిందోలో మరో కార్మికుడు చనిపోయాడు. వీటితో పాటు జిల్లా వ్యాప్తంగా గడ్డపోతారం, బొల్లారం, సదాశివపేట, జహీరాబాద్ ప్రాంతాలలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కార్మికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెల్లదీస్తున్నారు. సేఫ్టీ భద్రతా చర్యలు తీసుకోవాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, యజమానుల నిర్లక్ష్యం ఫలితంగా ప్రమాదాలు జరిగి విలువైన కార్మికుల ప్రాణాలు పోతున్నాయి. పర్మినెంట్ నేచర్ ఆఫ్ వర్క్స్‌లో కాంట్రాక్ట్ కార్మికులను పెట్టి పని చేయిస్తూ నిలువు దోపిడీ చేస్తున్నా లేబర్ డిపార్ట్‌మెంట్ పట్టించుకోవడం లేదు. ఫైర్ సేఫ్టీ సిబ్బంది కూడా చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు. ఇన్ని ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? యజమానులను ఎందుకు శిక్షించడం లేదు? ప్రమాదాలకు బాధ్యులైన అధికారులను సస్పెన్షన్ చేయకపోవడానికి కారణలేంటి? కార్మికుల రక్షణ గాలిలో దీపమేనా? కార్మికుల కుటుంబాలను నిత్యం వేధిస్తున్న ప్రశ్నలివి.



గడిచిన రెండేండ్ల కాలంలో 72 మంది కార్మికులు చనిపోతే దీనికి బాధ్యులెవరో ఇప్పటివరకు ప్రభుత్వం తేల్చలేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయడం లేదు. పరిశ్రమల్లో కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోని ఏ ఒక్క యాజమాన్యాన్ని శిక్షించింది లేదు. అంటే ఈ ప్రభుత్వం కార్మికుల కోసం కాదు, యజమానులు కోసమే పనిచేస్తున్నట్టు కనబడుతున్నది. 'ప్రభుత్వం మా చేతులు కట్టేసిందని ఓ జిల్లా అధికారి మాట్లాడటం విచిత్రం'. పరిశ్రమల్లో కార్మికులతో పన్నెండు గంటలు పని చేయించుకుంటూ సేఫ్టీ, కనీస సౌకర్యాలు కల్పించకుంటే పర్యవేక్షించి యజమానులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎక్కడా కనిపించరేం? ప్రమాదం జరిగినప్పుడు కార్మిక, ప్రజాసంఘాలు ఆందోళన చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలబడుతున్నాయి. కానీ ప్రభుత్వాలు మాత్రం స్పందించడం లేదు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, లేబర్ డిపార్ట్మెంట్, ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్ సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ప్రమాదాలు నివారించాల్సిన అవసరం ఉన్నది. ఈ ఘటనలన్నిటికీ ప్రధానంగా కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత. ఎందుకంటే కార్మికుల చట్టాలను పరిశ్రమ యజమానులకు అనుగుణంగా మార్చడం వల్లనే వారు అధిక పనిగంటలు పనిచేయాల్సి వస్తోంది. ఈ దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోంది. కేంద్రం విధానాల్ని అడ్డుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు మౌనంగా ఉండటం కూడా సరికాదు. ఎవరికి వాళ్లు స్వప్రయోజనాలు చూసు కుంటున్నారు .కానీ కార్మికుల ప్రయోజనాలను గాలికొదిలేశారు. కార్మికులకు న్యాయం జరగాలంటే సంఘటిత పోరాటం తప్ప మరో మార్గం లేదు. 'పోరాడితే పోయేదేమీ లేదు%ా%బానిస సంకెళ్లు తప్ప' అన్న కార్ల్‌మార్క్స్ మాటలు గుర్తు చేసుకొని జిల్లాలో కార్మికవర్గం ఉద్యమించాల్సిన అవసరం ఉన్నది.

# ప్రజలతో మమేకం కావాలి







**కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టండి**
**మీకు నేనున్నా భయం వద్దు**
**కార్యకర్తలకు అండగా ఉంటా నామ..**

ఖమ్మం, ఏప్రిల్ 19 :

అధికారంలో లేమని అధైర్యపడొద్దు...నేను ఎవరికీ భయపడను.. నన్ను మంచి మెజార్టీతో గెలిపించండి...మీకు అన్ని విధాలా అండగా ఉంటా..ఎంతటి కష్టాన్ననైనా ఎదుర్కొంటానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ పంపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం జిల్లా వాణిని గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తానని అన్నారు .గతం లో మంచి మెజార్టీతో గెలిపించారని, ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేనని అన్నారు. కార్యకర్తల కష్టం వల్లనే మాకీ పదవులు అన్నారు. ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి కలిసి  కేసీఆర్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించి, ప్రజలతో మమేకం కావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక మోసం దాగి వుందని ప్రజలు గ్రహించారని, కసితో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి, అబద్ధపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు.  ఎంపీ గా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రయోజనాలు కోసం, ప్రాజెక్టులు, నిధులు, హక్కులు,రైతులు,  బడుగు, బలహీన వర్గాల వారి కోసం మాట్లాడడం జరిగిందని చెప్పారు.అడ్డగోలుగా కృష్ణా నదీ నీటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని, నీటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే బీఆర్ఎస్ ఎంపీ లు గెలవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా నామ , పువ్వాడకు కేక్ తినిపించి, జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో సన్మానించారు.

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామ గెలుపు చరిత్రాత్మక%శీ% అవుతుందని అన్నారు.నామ గెలుపు బీఆర్ఎస్ శిఖ లో మరో కల్కితరాయిగా మిగిలిపో తుందని అన్నారు. ప్రతి సారి నామకు ఖమ్మం నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీనే వస్తుందని, ఈసారి కూడా గతాన్ని మించిన అద్భుతమైన మెజార్టీ  వస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ వాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలని తెలిపారు. పోరాట పటిమతో పని చేసి, నామను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కష్టపడి పని చేసే వారికి భవిష్యత్ లో తప్పనిసరిగా అవకాశాలుంటాయని చెప్పారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసం నేపథ్యంలో ప్రజల్లో వచ్చిన మార్పు ను అందిపుచ్చుకుని విజయం వైపు పయనించాలని అన్నారు .ప్రజలతో మమేకమై నామ గెలుపునకు కష్ట పడి పని చేయాలన్నారు. నామ అజాత శత్రువు అని అన్నారు. జిల్లాలో ని జాతీయ రహదారుల వెనుక నామ ఉన్నారని చెప్పారు. రైతుకు బాసటగా నిలిచి, కేంద్రం పై పోరాడి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసుకొనేలా పోరాడారని తెలిపారు. మనం గెలవాలంటే నిత్యం ప్రజల్లోనే ఉండాలని , అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం తో సహా 8 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నట్లు సర్వేలు వెల్లడించాయని మధు చెప్పారు.ఈ సందర్భంగా నామను, పువ్వాడ అజయ్ కుమార్ ను సన్మానించారు.

ఇంకా ఈ సమావేశంలో  మేయర్ నీరజ, కూరాకుల నాగభూషణం,తాళ్లూరి జీవన్,  బచ్చు విజయ కుమార్, వీరూ నాయక్, మెంతుల శ్రీశైలం, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మక్బూల్, కర్నాటి కృష్ణ,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , నాయకులు, రఘునాధపాలెం మండల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.